"ట్రూకట్ హెక్సా బ్లేడ్లు"
(TRUCUT HACKSAW BLADES)
మా వద్ద స్టాకునుండి అన్ని సైజులు దొరుకునని తెలియజేయుటకు సంతసించుచున్నాము.
డిస్ట్రిబ్యూటర్సు :
పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్
(H. O.) గవర్నరుపేట – విజయవాడ—2.
బ్రాంచి: గుంటూరు – నెల్లూరు.
Grams: "TRACTORS" ఫోన్: 498

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 219

స్త్రీల సౌందర్యాభిరుచులు వరు వలయు
కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు గవర్నరుపేట విజయవాడ.

శనివారం 14-11-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

File Copy
Dept. of Information and Public Relations, Govt. A. P.

బియ్యం సప్లయి విషయంలో ఆంధ్రప్రదేశ్ మాట తప్పి వ్యవహరించలేదు

కేంద్రఅధికారి ప్రకటనపై ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఖండన

జాతీయ ఆహారవిధానాన్ని పాలించడంలో ఆంధ్ర ఎవరికీ తీసిపోదని స్పష్టీకరణ

ప్రధాని శ్రీలాల్ బహదూర్ శాస్త్రికి అసమ్మతి తెలుపుతూ ప్రత్యేక లేఖ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, నవంబరు 13 :

అంగీకరించిన ప్రకారం కేరళకు ఆంధ్రప్రదేశ్ బియ్యం సరఫరా చేయడము లేదంటూ భారతప్రభుత్వము ప్రతినిధి చేసిన ప్రకటనకు నేడు ఒక లేఖద్వారా ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి తమ అసమ్మతిని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

ఆహారసమస్య విషయమై అనుసరింపబడుతున్న జాతీయ వైఖరిని పాలించడములో ఆంధ్రప్రదేశ్ ఏ ఇతర రాష్ట్రానికి తీసిపోదని, తగ్గదని కూడా ఈ విషయంపై పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు.



మద్రాస్ కేరళ రాష్ట్రాలకు ఇవ్వడానికి అంగీకరించిన బియ్యాన్ని వారికి అందజేయడానికి రాష్ట్రప్రభుత్వము తీసుకుంటున్న సర్వమైన చర్యలను ముఖ్యమంత్రి వివరించారు. ఈ వ్యవహారములో ఆంధ్రప్రదేశ్ మాటతప్పి వ్యవహరించింది ఎక్కడా లేదని ఆయన విశదముచేశారు.

ప్రధానమంత్రికి తంతిద్వారా పంపిన వర్తమానములో శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇలా అన్నారు: "అంగీకరించినట్లుగా ఆంధ్రప్రదేశ్ కేరళకు బియ్యాన్ని సప్లయిచేయడంలేదని పత్రికలలో ఆహారమంత్రి వార్తలు వస్తున్నాయి. సెప్టెంబరు, అక్టోబరునెలలకు కేటాయించిన 35 వేల టన్నులకుగాను కేరళకు 32 వేల టన్నులు రవాణా అయినవి. ప్రభుత్వస్థాయిలో నవంబరులో పంపుటకు అంగీకరించబడిన 20 వేల టన్నులలో ఈనెల 11 వ తేదీనాటికి 7 వేల టన్నులు వాగనులకు ఎక్కించబడింది. మిగిలిన సరుకు రోజువారీగా ఈ నెలాఖరులోగా పరఫరా చేయబడుతుంది. ఇదిగాక నిజామాబాద్‌నుండి ప్రత్యేక రైళ్లలో 600 టన్నుల ధాన్యము పంపివున్నాము. మరో రైలు 600 టన్నుల ధాన్యముతో ఇవాళ కేరళకు బయలుదేరుతున్నది. నవంబరుఅంతా లోపు కు వెయ్యిటన్నులు చొప్పున పంపే ఏర్పాట్లు జరుగుతున్నాయి.

మద్రాసులో బియ్యంకోటా

1½ లీటర్‌కు హెచ్చింపు

మద్రాసు, నవంబరు 13: కుటుంబ కార్డుల పద్ధతి ప్రవేశపెట్టబడిన తరువాత, రెండవవారములో వయోజనులకు వారానికిచ్చే బియ్యం కోటా 1లీటరు నుండి 1½ లీటరుకు పెంచబడుతుందని, గోధుమల కోటా మాత్రము పెంచబడదని ఆహారశాఖాధికారి నేడిక్కడ పత్రికా విలేఖరులకు చెప్పారు.

హోటళ్లకు, హోటళ్లవారు చెల్లించే అమ్మకంపన్ను ప్రాతిపదికపై బియ్యం, గోధుమలు యివ్వడం జరుగుతుందని, ఆస్పత్రులలోవుండే రోగుల సంఖ్యనుబట్టి రేషన్ యివ్వడమవుతుందని ఆహారశాఖాధికారి తెలియజేశారు,

సమితికి చెల్లించవలసిన బకాయిలపై రష్యా వైఖరి

సోవియట్ ప్రతినిధి స్పష్టీకరణ: 19-వ అధికరణం వర్తింప చెయ్యాలని అమెరికా పట్టుదల

ఐక్యరాజ్యసమితి, నవం. 11: కాంగోలోనూ, ఇతరచోట్ల సమితి శాంతిరక్షణదళం కార్యకలాపాలకు సమితి నిబంధనావళిలోని 19 వ అధికరణంక్రింద డబ్బు చెల్లించేది లేదంటూ తమ దేశం అనుసరిస్తున్న వైఖరి విషయమై ఏ విధమైన భ్రాంతి ఉండరాదని సమితిలోని సోవియట్ ప్రతినిధి డా. నికొలాయ ఫెడెరెంకో నేటి రాత్రి ఇక్కడ చెప్పారు.

ఈ విషయమై సోవియట్ యూనియన్ వైఖరిని నవంబరు 7 వ తేదీన తాము సమర్పించిన వివేదికలో పూర్తిగా వివరించామనీ డా. ఫెడెరెంకో సమితి కార్యదర్శి ఉథాంట్‌తో సుదీర్ఘమైన సమాలోచన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ తెల్పారు. "ఇది సమగ్రమైన వాదం. దాపరికమనేది లేదు, ఇందులో ఎట్టిమార్పు రాలేదు'; అని ఆయన చెప్పారు.

ఇదే తుదినిర్ణయమా, ఇందులో మార్పే జరుగదా? అని ప్రశ్నించగా, కొంతసేపు ఆలోచించి "ఔను, మార్పు ఏమీఉండదు" అని డా. ఫెడెరెంకో తెలియజేశారు.

కాంగోలోనూ, ఇతరచోట్ల సమితి శాంతిరక్షణదళం కార్యకలాపాలకు, సోవియట్ యూనియన్, తదితర తూర్పుయూరోపా రాజ్యాలు "బకాయి" పడ్డాయి. సమితి నిబంధనావళిలోని 19 వ అధికరణాన్ని అనుసరించి శాంతిరక్షణదళాలకు సమితి సర్వప్రతినిధిసభలో ఓటింగ్‌హక్కు దాని అంతట అదే యిస్తమై పోయిందని అమెరికా వాదిస్తోంది. డిసెంబరు 1 వ తేదీలోగా ఇవి బకాయిలు చెల్లిస్తేతప్ప, ఆ రోజున ప్రారంభంకానున్న సర్వప్రతినిధిసభ సమావేశంలో వీటికి ఓటుచేసేహక్కు ఉండదని కూడా అమెరికా అంటోంది.

శాంతిరక్షణదళం కార్యకలాపాల నిర్వహణకు తాత్కాలిక లెక్కలు ఆధారంగా జరిగిన ఈ "మదింపులు" అక్రమమని సోవియట్ యూనియన్ వాదిస్తోంది. సర్వప్రతినిధిసభలో తనకు ఓటు రద్దుచేస్తే, తాను విమర్శించవచ్చునని సూచనప్రాయంగా తెలియజేసింది.

సమితికి ఎవరెవరు ఎంత ఇచ్చేది తెలియజేసేందుకు నవంబరు 16 వ తేదీన ఏర్పాటు కానున్న సమావేశంలో తాను మామూలుగా చేసే వాగ్దానాలు చేయజాలచేదని అమెరికా గతవారంలో తెలియజేసింది. సమితి నిబంధనావళిలోని 19 వ అధికరణాన్ని సర్వప్రతినిధి సభ అమలు పరచకపోతే, అమెరికా తనపై మదింపు చేయబడే మొత్తాల విషయంలోనూ, స్వచ్ఛందంగా ఇచ్చే విరాళాల విషయంలోనూ తన వైఖరిని పునఃపరిశీలించుకుంటుందని అమెరికా విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీ హెరాల్డ్ కీల్‌లాండ్ దరిమిలా వాషింగ్టన్‌లో వివరించారు.

సాంకేతిక సహాయం ప్రత్యేకనిధి పథకాలకు ఎవరెవరు ఎంత ఇచ్చేదీ తెల్పేందుకు వచ్చే సోమవారంనాడు జరుగవలసిన సమితి సమావేశాన్ని వాయిదా వేయించేందుకు కెనడా, మరికొన్ని ఇతరరాజ్యాలు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

ఒరిస్సాలో అరెస్టులు

కటక్, నవంబరు 13: భారత రక్షణ నిబంధనల ననుసరించి నేటి ఉదయం పోలీసులు ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ బంక బేహారి దాస్‌తోసహా అయిదుగురిని అరెస్టు చేశారు. నిరసనకారులు శ్రీ జాదూనాథ్ సింగ్, శ్రీ నరసింగచరణ్ మహంతి. శ్రీ అమితాబ్ మహాపాత్ర, శ్రీఅశోకిదాస్.

విద్యార్థుల అల్లర్ల సందర్భంలో ఈ అరెస్టులు జరుపబడినట్లు తెలుస్తున్నది.



సామాన్య ప్రజల ముఖ్యావసరాలకు నాల్గవ ప్రణాళికలో ప్రాధాన్యం

విద్య, ప్రజారోగ్యాలకు అత్యధిక కేటాయింపులు: శ్రీ శాస్త్రి వెల్లడి

హైదరాబాద్, నవంబరు 13:

సామాన్య ప్రజల జీవనానికి కావలసిన ప్రధాన అవసరాలను లభింపచేసేటట్లు నాల్గవ ప్రణాళికను పునర్వ్యవస్థీకరించటం తన అభిలాషగా ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ పేర్కొన్నారు.

నాల్గవప్రణాళికలో విద్య, ప్రజారోగ్యాలకు అత్యధికమైన కేటాయింపులు లభిస్తాయని, తమ గౌరవార్థం ఆలహాబాద్ హైకోర్టు న్యాయవాదిసంఘము, వైద్య సంఘము, హయ్యర్ సెకండరీ ఉపాధ్యాయ సంఘము ఏర్పాటుచేసిన సన్మానసభలో ప్రసంగిస్తూ ప్రధానమంత్రి వెల్లడించారు.

నాల్గవ ప్రణాళికకు మొత్తం వ్యయం, రు 20 వేల కోట్లుగా నిర్దేశించబడ్డదంటూ, అయితే ప్రభుత్వం యీ మొత్తాన్ని పునర్నిర్ణయిస్తుందని శ్రీ శాస్త్రి చెప్పారు. సాధనసంపత్తి లభించేపక్షంలో యీ మొత్తం వ్యయాన్ని రు 21500 కోట్లకు పెంచటం జరుగుతుందన్నారు.

వైద్యసంఘం, గ్రామాల్లో పనిచేసే వైద్యులకు తగినంత ప్రోత్సాహం యివ్వాలని, వైద్యసంఘం అధ్యక్షునివైపు తిరిగి ప్రధాని అన్నారు.

వైద్యులులేని 2 వేల గ్రామీణ ఆస్పత్రులు

వైద్యులు లేకుండా గ్రామీణప్రాంతాల్లో దాదాపు రెండువేల డిస్పెన్సరీలు, ఆస్పత్రులు పని చేస్తున్నాయనీ, గ్రామాలకువెళ్లి స్థిరపడాలనే అభిలాష వైద్యులకు లేకపోవటమే దీనికి కారణమనీ ఆయన చెప్పారు.

దేశంలోని గ్రామాలన్నిటికీ విద్యుత్తు సన్నయిచేసే తరుణం యిక ఆట్టేదూరం లేదన్నారు.

ప్రాథమికదశనుంచే విద్యార్థులకు విశిష్టబోధ చేయవలసిన అవశ్యకతలపై విద్యామంత్రికి వాక్కిచ్చినట్లు శ్రీ శాస్త్రి తెలిపారు.

నాల్గవ ప్రణాళికలో సాంకేతిక విద్యకు ప్రత్యేకప్రాధాన్యం ఇవ్వవలసిందిగా గూడా తాను ఆయనను కోరిఉన్నానన్నారు.

లాల్ బహదూర్ రహస్యం

ఆలహాబాదు, నవంబరు 13: తనను గూర్చి సాధారణంగా 'సాదా మనిషి' అని చెప్పుకుంటారని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నిన్నరాత్రి యిక్కడ మాట్లాడుతూ చెప్పారు.

అలహాబాదు న్యాయవాదులు, వైద్యులు, ఉపాధ్యాయులు ప్రధానిని సత్కరించారు. ఆ సందర్భంలో ప్రసంగిస్తూ ప్రధాని తాను మేధస్సులోకాని శారీరకంగా కాని భారీ మనిషిని కావని, అందువల్ల తాను సామాన్యుడిగా కాక మరొకలాఉండే అవకాశంలేదని అన్నారు.

రాజగోపాలన్ కుటుంబానికి సహాయం

హైదరాబాద్, నవం 12: కి. శే. కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రాజగోపాలన్ కుటుంబానికి రు 50 వేలు వరకు నిధి వసూలుచేసి ఇవ్వాలని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అనుకుంటున్నారు.

గుంటూరులో ఎ. ఐ. సి సమావేశము జయప్రదముగా ముగిసివెంటనే శ్రీ రాజగోపాలన్ చనిపోవడము శ్రీ బ్రహ్మానందరెడ్డికి చాలా విచారము కలిగించింది. గుంటూరులో అధిష్టాన వర్గము ప్రతినిధులు, ప్రేక్షకులు, పత్రికల వారి ఆదరాభిమానము, ప్రశంసలను శ్రీ రాజగోపాలన్ సంపాదించారు.



1964 కొలంబో సచివాలయ మహాసభ అధికారుల ప్రథమ సమావేశం ఈ 9 వ తేదీన లండన్‌లోని లంకాస్టర్ హౌస్‌లో జరిగింది. సర్ అల్బెర్ సన్ రంబోల్డ్ (ఎడమనుంచి మూడవ వ్యక్తి) ఈ సమావేశానికి ప్రారంభోత్సవం జరిపారు. [యు. పి. ఐ]

వి.వి.కె. రాజీనామా ఇస్తారని వదంతులు

న్యూఢిల్లీ, నవంబరు 13:

కేంద్రంలో తమ మంత్రిపదవికి రాజీనామా యివ్వగోరుతున్నట్టు ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రధానికి తెలియచేసినట్టు ఇక్కడి రాజకీయవర్గాలలో వినిపిస్తున్న వార్తలద్వారా తెలుస్తున్నది.

శ్రీ కృష్ణమాచారి వీ. ఐ. సీ. సీ గుంటూరు సభలకు బయల్దేరేముందు ఈ విధంగా ఒకలేఖను ప్రధానికి అందచేసినట్టు తెలిసింది. ఇది లాంఛనంగా రాజీనామా సమర్పించటం కాదు కాని ఆయన రాజీనామా సంకల్పాన్ని మాత్రం శ్రీ శాస్త్రికి ఇందుమూలంగా స్పష్టం చేయటమైందని అభిజ్ఞులు భావిస్తున్నారు.

ఆర్థికమంత్రి ఎందుకు పదవినుండి తొలగిపోవాలనుకుంటున్నారో ఆ కారణాలేవీ వెంటనే తెలియరావటంలేదు. ఇదివరలోకూడా ఆయన రాజీనామా చేయదలచినట్టు వార్తలువచ్చాయి. మంత్రివర్గ సహచరులతో భేదాభిప్రాయాలు వచ్చినందువల్ల వారు రాజీనామా చేయాలనుకున్నట్టు ఇదివరలోని వార్తలు తెల్పాయి. కాని తన రాజీనామాను గురించిన వార్తను ఒక వెర్లాళ్ల క్రితం ఆర్థికమంత్రి ఖండించారు.

ఇటీవల శ్రీ కృష్ణమాచారికి—ప్రముఖవిధానాలకు సంబంధించిన సమస్యలపై — కనీసం ఇద్దరు మంత్రులతో పేచీ వచ్చిందని, అందువల్ల ఆయన రాజీనామా యివ్వాలని నిర్ణయించుకుని ఉండవచ్చునని తెలుస్తున్నది.

జాతీయాభివృద్ధి మండలి తాలూకు గత సమావేశంలో శ్రీకృష్ణమాచారి, శ్రీసుబ్రహ్మణ్యంమధ్య సామరస్యం గోచరించలేదు. ఆహార సమస్యపై శ్రీ సుబ్రహ్మణ్యం సూచించిన ప్రతిపాదనలకు ఆర్థికమంత్రి సుముఖత చూపలేదు. వాటిని అమలుచేయటానికి 'ఉబ్బెక్కడిది' అని ఆయన ప్రశ్నించారు. ఆర్థికమంత్రి ధోరణి శ్రీ సుబ్రహ్మణ్యానికి నచ్చలేదు.

మరొక ముఖ్యవిషయంకూడా ఉంది. మద్రాసు తైలశుద్ధి కర్మాగారాన్ని స్థాపించటంలో సహకారానికి ఇరాన్ కంపెనీ ప్రతిపాదనేసింది. క్రితంటివారం మంత్రిమండలి ఈవిషయంపై తుదినిర్ణయం తీసుకోవటానికి సమావేశమైనప్పుడు శ్రీ కృష్ణమాచారి ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించారు. కాని మంత్రిమండలి ఆయన అభిప్రాయాన్ని కాదని ఆ ప్రతిపాదనకు అనుకూలంగా పెట్రోలియంశాఖామంత్రి అభిప్రాయాలు వెలిబుచ్చిన అభిప్రాయాలు బలపరిచింది.

తత్ఫలితంగా తనకు సంబంధించిన వివాదగ్రస్తమైన ముఖ్యవిషయాల్లో ప్రధాని ఎదుట పట్టాన్ని సమర్థిస్తున్నట్లు ఆర్థికమంత్రి భావించినట్లు తెలియవస్తున్నది.

రాజీనామా యివ్వాలనుకోవటానికి మరొక కారణం ఆయన అనారోగ్యం. ఆయన తగిన విశ్రాంతిని తీసుకోవటం అవసరమని, అందువల్ల ఆయన రాజీనామా యివ్వగోరుతున్నారని కూడా అంటున్నారు. (ప. పె. ఎ)

బొకారో కర్మాగారం

ఈమాసాంతంనుంచి రష్యానుంచి పరికరాలు

కలకత్తా, నవం 13: బొకారో ప్రాజెక్టుకు అవసరమైన సోవియట్ యంత్రసామగ్రి ఈ మాసం అంతంనుంచి కలకత్తా రేవుకుచేరుతూ వుంటుందని తెలియవస్తున్నది.

ఈ పరికరాలు ఇట్లా 1965, 1966 సంవత్సరాలలో పొడువునా సరఫరా అవుతూవే వుంటాయి 1966 లో ప్రాజెక్టు నిర్మాణం పనులకు సంబంధించిన ఈ పరికరాల సరఫరా పరాకాష్ఠకు చేరుతుందని అందుకుంటుంది. సాంకేతికులు వచ్చేసంవత్సరంనుంచి భారత్‌కు రష్యానుంచి చేరుకుంటూ వుంటారు. 1966 నాటికి కొన్నివందలమంది ఇంజనీర్లు, ఇంకా ఇతర నిపుణులు భారత్‌కు వస్తారు.

ఈ సరఫరా బట్వాడా విషయమై డిశంబరులో ఉభయదేశాల మధ్యను కాంట్రాక్టుపై సంతకాలు జరుగగలవని తెలుస్తున్నది.

న్యూయార్కులో పెద్ద దొంగతనం

111 వేల డాలర్లు విలువచేసే నగలు చోరీ

న్యూయార్కు, నవంబరు 13: ఇక్కడ ఒక ఇంటినుండి గడచిన ఆదివారంమధ్యాహ్నం సోమవారం మధ్యాహ్నంమధ్య 1,11.000 డాలర్ల ఖరీదైన (సుమారు 40,000పౌన్లు స్టెర్లింగు) నగలు దొంగతనం చేయబడినట్టు వార్తవచ్చింది.

కొద్ది వారాలనుండి న్యూయార్కు నగరంలో జరుగుతున్న పెద్ద నగలచోరీల్లో ఇది మూడవది. అక్టోబరు 30వ తేదీన మ్యూజియంనుండి ఇంద్రనీలమణితోపాటు 20రత్నాలకుపైగా పోయాయి, గత వారాంతంలో 7వ రెజిమెంటు ఆర్మరీనుండి ఒక స్మారకగ్రంథం తాలూకు రత్నాలతో పొదగబడిన అట్టలు, పుటను గుర్తుంచుకోవటానికి పుస్తకంలోఉంచే వస్తువు దొంగలింపబడినాయి.

పరీక్షలలో విద్యార్థుల అక్రమపద్ధతులు

38 మంది ఫలితాలు రద్దు: డిబార్

వాల్తేరు, నవంబరు 13: 1964 సెప్టెంబరులో ఆంధ్ర విశ్వవిద్యాలయమువారు జరిపిన పరీక్షలలో అక్రమపద్ధతుల నవలంబించిన 38 మంది విద్యార్థుల ఫలితాలను రద్దు చేయకుమేగాకుండా, ఏ విశ్వవిద్యాలయం పరీక్షలకు వారు కూర్చోకుండా 3ర మందిని ఒక సంవత్సరం పాటు 'డిబార్' చేయడమైనదని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ తెలియజేశారు.

ఒక సంవత్సరంపాటు డిబార్ చేయబడిన విద్యార్థుల నంబర్ల వివరాలు:

మెట్రిక్యులేషన్: 67, 681, 2282, 99, 2718, 3362, 3404, 57, 4254, 5052, 55, 66, 79, 5165, 5304, 25.

ప్రీ—యూనివర్సిటీ (ఎస్. ఆర్.): 812, 460, 1289, 1349, 3264, 3326, 39, 4688, 4849.

ప్రీ—యూనివర్సిటీ (ఒ. ఆర్.): 5362, 5461, 5625, 52, 5718.

బి. ఎస్సి. (ఎస్. ఆర్.): 1682, 2366, 68, 3553, 3747.

బి. ఎ. (ఒ. ఆర్.): 3424.

రెండేండ్లపాటు 'డిబార్' చేయబడిన విద్యార్థుల నంబర్ల వివరాలు:

బి. ఎస్సి. (ఆర్. ఆర్.): 435.

1964 మే, జూన్‌లో జరిపిన బి. ఇ. పార్టు 1 (మెక్) పరీక్షలో: 1115.

భువనేశ్వర్‌లో సభలు, ఊరేగింపుల నిషేధం

భువనేశ్వర్, నవంబరు 13: విద్యార్థులు తిరిగి ఉద్యమాన్ని ప్రారంభించారు, ఇక్కడ నేడు ఊరేగింపులు, సభలు నిషేధించబడినవి. క్రి.పా.కో. 151 సెక్షన్‌క్రింద, స్థానిక కళాశాల విద్యార్థులనిద్దరిని పోలీసులు నిర్బంధములోకి తీసుకున్నారు.

కేరళ అవసరాలకు లక్ష టన్నుల బియ్యం

ప్రధానికి గిరి తంతి: మద్రాసు, ఆంధ్రసప్లయిలకు అభ్యర్థన

తిరువేంద్రం, నవం 12: కేరళలోయిప్పుడు తటస్థించిన అపార ప్రతిస్పందనను అధిగమించటానికి 40 వేల టన్నుల అవసరం నివారణకోసం లక్షటన్నుల బియ్యం అవసరమని తెలుపుతూ ప్రధానమంత్రికి ఒక లేఖతోపాటు తంతివిగూడా పంపిఉన్నానని రాష్ట్రగవర్నర్ శ్రీ వి. వి. గిరి, పత్రికా సంపాదకుల గోష్ఠిలో తెలియజేశారు.

సరుకు పరిస్థితి అస్థిమితంగా ఉన్నందువల్ల యీ 'నెల మూడవవారం' మహావిషమంగా ఉంటుందని ఆయన అన్నారు.

ప్రస్తుత కష్టపరిస్థితిని అధిగమించేందుకు నవంబర్ 14 లోగా కనీసం అయిదువేల టన్నుల బియ్యాన్ని అయినా రాబట్టటానికి రాష్ట్రప్రభుత్వం తనశక్తి యుక్తుల నన్నిటిని ధారపోసి యత్నిస్తున్నదని గవర్నర్ చెప్పారు. తక్షణం పదివేల టన్నులు పంపవలసినదిగా మద్రాసు ముఖ్యమంత్రిని అభ్యర్థించి ఉన్నట్లు, పంజాబునుంచి సరఫరాఅయ్యే సరుకునుంచి యీ మొత్తాన్ని తిరిగి యిచ్చివేయటానికి వాగ్దానం చేసినట్లు గూడా శ్రీ గిరి తెలిపారు. ఆంధ్రప్రభుత్వాన్ని గూడా యిదే విధంగా అభ్యర్థించి ఉన్నామన్నారు.

డిశంబర్‌నుంచి మదరాసు, ఆంధ్రల వంటవస్తుంది కాబట్టి అప్పుడు పరిస్థితి మెరుగవుతుందని ఆయన అన్నారు.

కృష్ణవేణి-టి.నగర్ బస్ టర్మినస్ ఎదురుగ
ఫోన్ : 42151
13-11-64 శుక్రవారంనుండి
ప్రతిరోజు మ॥3-30;సా॥6-30;రా॥9-30
'RED SHEIK' (Cinemascope Colour)
15-11-64 ఆదివారము ఉ॥10-15 గం
"వాగ్దానం" (తెలుగు)
నాగేశ్వరరావు, కృష్ణకుమారి.

తెలుగులో కొత్త కాటేజి ఇండస్ట్రీస్ పుస్తకం
దీనిలో వివిధ చిన్నతరహా లాభసాటి పరిశ్రమలు వివరింపబడ్డవి. 854 పేజీలు. రు. 13/- ఇంగ్లీషులో రు.12-50 పోస్టేజి రు.1-61.
COTTAGE INDUSTRY (AN-44)
P.B. 1262, Jumna Road, Delhi.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

నోటిఫికేషన్

రాష్ట్ర సాంకేతిక విద్య మరియు శిక్షణాసంస్థ, ఆంధ్రప్రదేశ్ వారిచే ఈ క్రింది విభాగములలో "సంగీత భూషణ్" ప్రభుత్వ సర్టిఫికేటు పరీక్ష, హైదరాబాదులో 1964, డిశంబరు 2 వ వారములో నిర్వహించబడును. పూర్తి వివరములు గల పరీక్షా కార్యక్రమము తర్వాత ప్రకటించబడును.

1. హిందుస్థాని గాత్ర సంగీతము
2. హిందుస్థాని వాద్యసంగీతం (సితార్)
3. కర్నాటక గాత్ర సంగీతము
4. కర్నాటక వాద్యసంగీతము (వయొలిన్)
5. కర్నాటక వాద్యసంగీతము (వీణ)
6. కథక్ నృత్యము
7. భరతనాట్యము

ప్రయివేటు అభ్యర్థులుకూడ పై తెలుపబడిన విభాగముల పరీక్షలకు హాజరగుటకు అనుమతించబడుదురు. కానివారు (ప్రిన్సిపాల్, ప్రభుత్వ సంగీత కళాశాల, తిలక్‌రోడ్డు) హైదరాబాదు వారిచే జరుపబడు వ్రాత మరియు సాధన "ప్రవేశ పరీక్ష"లో కృతార్థులు కావలయును. పరీక్షకు హాజరుకాదలచిన అభ్యర్థులు, ప్రిన్సిపాల్‌వారిని కళాశాల పని చేయు సమయమున కలుసుకొని సంప్రదించ కోరబడుచున్నారు. (ప్రవేశ పరీక్షకు మరియు ప్రభుత్వ పరీక్షకు రుసుములు క్రమముగా రు. 2-00 మరియు రు. 15-00 ఒకసారి చెల్లించిన పైకము తిరిగి యిచ్చుటకాని లేక తదుపరి పరీక్షకు కేటాయించుటగాని వుండవు.

(ప్రభుత్వ పరీక్షకు హాజరుకాదలచిన అభ్యర్థులందరు తమ దరఖాస్తులను, పరీక్ష రుసుమును సంగీత కళాశాల/పాఠశాలల (ప్రధానాధికారులకు 23 నవంబరు, 1964 తేదీన గాని అంతకుముందుగ గాని దాఖలు చేయవలెను.

సెక్రటరీ,
స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ విద్యుకేషన్ & ట్రైనింగు, హైదరాబాదు.

అమ్మకము
టెయిలర్స్ టుబాకో క్యూరోమీటర్
ఇప్పుడే వచ్చినది. కావలసినవారు వెంటనే మాకు వ్రాయండి.
బి. ఎస్. & ఎస్. మార్ట్,
"పెన్ కార్నర్"
113, ఆర్మీనియన్‌వీధి, మద్రాసు-1

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు : స్టీల్‌క్రిట్ హౌస్, 4 వ ఫ్లోర్, దిన్‌షావాచా రోడ్, బొంబాయి-1.
స్టీమర్స్/మద్రాస్
t.s.s. 'స్టేట్ ఆఫ్ మద్రాస్'
పై నౌక ప్రయాణీకులతో సింగపూరు, పోర్టు స్విటన్‌హాం మరియు పినాంగుల నుండి నాగపట్నము నకు 16-11-64 ఉ॥7 గంటలకు, మద్రాసునకు 17-11-64 ఉ॥ 7 గంటలకు చేరగలదు. నౌక రేవు తాకగానే ప్రయాణీకులు దింపబడుదురు. మద్రాసు ప్రయాణీకులు నార్తుక్వేలో దింపబడుదురు.
ఏజెంట్లు:
కే.పి.పి. షేక్ మహమ్మద్ లౌధర్ & కో
41, లింగనెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్: 22761 తంతి: "SHIPINDIA"

పోప్ భారత్ సందర్శన : డాంగే హర్షం

బొంబాయి, నవంబరు 12 : క్రైస్తవ సీతాధిపతి పోప్ భారత్ సందర్శనమును హర్షిస్తూ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే నేడొక ప్రకటనచేశారు. కార్మికులు ఎట్టి ప్రదర్శనలు చేయరాదని, ఈ నెల 28 నుంచి జరిగే ప్రపంచయూ క్రిస్టిక్ కాంగ్రెసు మహాసభలకు అవరోధాలు కల్పించరాదని విజ్ఞప్తిచేశారు.

పోప్ చొరవవల్లనే వాటికన్ కౌన్సిల్ అణ్వస్త్ర పోటీలను నిరసించిందని పైగా ప్రస్తుత పోప్, మరియు వెనుకటి పోప్‌జాన్, ఉభయులు అణ్వస్త్రాలకు తీవ్ర వ్యతిరేకులని ప్రకటనలో పేర్కొన్నారు. పైగా భిన్న మతాలవారు స్వేచ్ఛగా ప్రచారంచేసుకునే మతరహిత భారతదేశంలో అందరికీ సమానావకాశాలు వుండాలని సూచించారు.

ఇంగ్లీషు పుస్తకములు
How to Speak & Write Correctly
240 పేజీలు రు. 2—50. పోస్టేజ అదనం. A. S. MONEY & CO.,(A.P.), 24, Veerasami Pillai St, Madras-1

గుంటూరు ఏ. ఐ. సి. సి. సమావేశం దృశ్యాలు: కేంద్రమంత్రి శ్రీ సంజీవయ్య; రాష్ట్రమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి; ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి. పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. తిరుమలరావు; రక్షణమంత్రి శ్రీ చవాన్; శ్రీ ధేబర్ ప్రభృతులు.

గుంటూరు కాంగ్రెస్ సభలో శ్రీ కామరాజ్; శ్రీ అతుల్యఘోష్.
రక్షణమంత్రి శ్రీ చవాన్‌తో శాస్త్రి ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్.

రోజూ వెయ్యి టన్నులు

కేరళకు బియ్యం సప్లయి

న్యూఢిల్లీ, నవంబరు 13: రోజూ 1,000 టన్నుల చొప్పున కేరళకు బియ్యం పంపిస్తామని ఆంధ్రప్రదేశ్ కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖకు హామీయిచ్చింది. ఈ మొత్తాన్ని సాధ్యమైనంత త్వరలో పెంచుతామని కూడాఆంధ్రప్రదేశ్ తెలియచేసింది.

ఆంధ్రనుండి 1000 టన్నుల బియ్యాన్ని తీసుకుని వెళ్తున్న స్పెషల్ రైలు నేడు కేరళను చేరుకుంటుందని అనుకుంటున్నామని, మరో రెండు స్పెషల్ రైళ్లు రేపు కేరళను చేరుకుంటాయని ఆహార, వ్యవసాయశాఖ ప్రతినిధి తెల్పారు. వీటి తర్వాత వెంటనే మరో 1000 టన్నుల బియ్యాన్ని తీసుకుని నాల్గవ స్పెషల్ రైలు వెళ్తుంది.

ఇప్పుడు కేరళకు వెళ్తున్న స్పెషల్‌రైలులో మొత్తం 500 వేగన్లలో సుమారు 350 వేగన్ల బియ్యం ఆంధ్రనుండి వెళ్తున్నది.

ఆంధ్రనుండి సుమారు 1,800 టన్నుల బియ్యం, మద్రాసునుండి అనేకవందల టన్నుల బియ్యం, విన్న కేరళ ప్రాంతాలకు పంపబడినట్టు అధికారవర్గాలద్వారా లభించిన వివరమైన సమాచారం తెల్పుతున్నది.

విజయవాడ డివిజన్‌నుండి పోరానూర్‌కు ఒక్కొక్కటి 1000 టన్నుల బియ్యాన్ని తీసుకుని నాలుగు ఆహార స్పెషల్ రైళ్లు వెళ్తున్నాయి. పోరానూర్‌నుండి 40 వేగన్లను కేరళ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు పంపిణీ చేస్తారు.

సుకర్నో అభిప్రాయం

అక్టోబరు విప్లవంలో రష్యన్ (ప్రజల పక్షన బాణిపట్టానికి వ్యతిరేకంగా పోరాడ్డ మన్నా అసియా (ప్రజలకు నిరంకుశ ప్యూడలిస్టు పరిస్థితులలోకూడా – ఈ సందర్భంలో బారు చక్రవర్తుల నిరంకుశ పరిపాలన – కార్మిక వర్గం ఒక శక్తివంతమైన (ప్రభుత్వాన్ని కూలద్రోయగలదని, వారు కలలుగనే నూతన సమాజాన్ని, నిర్మించగలదని చూపించారు. ఈ మహత్తర సంఘటన, బానిస స్వాతంత్ర్యంకోసం పోరాడుతూన్న ఆసియా (ప్రజల మనస్సులలో బాగా నాటుకుంది. సమసంఘటనమైన పద్ధతులలోను, పట్టు విడవకుండాను పోరాడుట్టయితే తాము కూడా తమ న్యాయమైన పోరాటంలో చివరకు విజయం పొందుతామనే విశ్వాసాన్ని వారికి కలిగింది. రష్యాలో అక్టోబరు విప్లవం విజయం పొందిన తరువాత. దూరక్రమణదారుల సంకెళ్లకు వ్యతిరేకంగా, జాతీయ స్వాతంత్ర్యంకోసం ఆసియా (ప్రజలు పాగించే పోరాటం నూతన ఉత్తేజంతో విజృంభించింది. అది మరింత ఎక్కువ సమసంఘటితమైంది. దాని ఆశయం సఫలమైంది. రాజీలేనిదైంది. అదే సత్వర స్వాతంత్ర్యం.

క్రీడారంగం

జాతీయ ఫుట్‌బాల్ నుంచి ఆంధ్ర నిర్గమనం

సంతోష్‌ట్రాఫీ ఫైనల్‌లో బెంగాల్

గౌహతి, నవంబరు 13 : సంతోష్, ట్రాఫీనుంచి ఆంధ్ర నిర్గమించింది. నిన్న సాయంత్రం యిక్కడి నెహ్రూ స్టేడియంపద్ద జరిగిన జాతీయఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ రెండవ పరుస సెమీఫైనల్‌లో బెంగాల్, 1-0 గోలుతో ఆంధ్ర ప్రదేశ్‌ను ఓడించి ఫైనల్‌లో ప్రవేశించింది.

మలగళవారంనాడు జరిగిన మొదటివరుస సెమీఫైనల్‌గూడా బెంగాల్ ఆంధ్రను ఇదే తేడాతో ఓడించింది.

గెలుపుగోలును బెంగాల్ ఇన్‌సైడ్ లెఫ్ట్ పి. దే ద్వితీయార్థంలో సాధించాడు.

మొదటివరుసలో కంటె విన్నటి ఆటలో ఆంధ్రమెరుగుగానే ఆడింది. విరామసమయానికిముందు బెంగాల్ గోలుమీదికి ఆంధ్ర రెండు మూడుసార్లు దాడిచేసింది. కాని అవి కలిసిరాలేదు. ముఖ్యంగా ఆంధ్ర గోల్‌కీపర్ సలీమ్ ఎంతో మెళకువతో ఆడి. ఇంకా ఎక్కువగోలులు కాకుండా రక్షించారు.

నవంబర్ 15 న ఫైనల్స్ జరుగుతుంది.

క్వాడ్రాంగ్యులర్ బాస్కెట్‌బాల్: అల్లాఫ్ కమాల్‌కు స్థానం

న్యూఢిల్లీ, నవంబర్ 13: నవంబర్ 28 నుంచి డిశంబర్ 6 వరకు కొలంబోలో జరుగనున్న క్వాడ్రాంగ్యులర్ బాస్కెట్‌బాల్ టూర్నమెంటులో పాల్గొనబోవు భారతజట్టుకు సర్జీజిత్‌సింగ్ నాయకత్వం వహిస్తారు.

భారతజట్టు: సర్జీజిత్‌సింగ్ (కెప్టెన్), సి. ఎస్. శర్మ (వైస్‌కెప్టెన్) మహారాష్ట్ర, ఖుస్‌మీరాన్, సురీందర్ కుమార్, నూర్‌జన్ సింగ్, గుర్‌దయాల్‌సింగ్ (సర్వీసెస్), జి: అబ్రాహ్ మొంటాసిర్, ఆలీపాషా (కెల్వేస్), గుర్‌దాస్‌రామ్ (పంజాబ్), నూర్యనారాయణ (మదరాసు) ముస్తఫాకెమాల్ (ఆంధ్ర)విష్ణు కాలత్ (రాజస్థాన్),

XI ఆంధ్ర బాస్కెట్‌బాల్ ఛాంపియన్ షిప్స్

గుంటూరు, నవంబరు 13 : నడకొండవ ఆంధ్రరాష్ట్ర బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలను ఏలూరు బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రరాష్ట్ర బాస్కెట్‌బాల్ అసోసియేషన్, డిశంబరు 10 నుంచి 13 వరకు ఏలూరులో నిర్వహిస్తుంది. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిపై బరిగే యీ పోటీలలో పురుషులు, స్త్రీలు, పైనూర్కాలు బాలురు పాల్గొనవచ్చు.

డిశంబర్ 30 నుంచి 1965 జనవరి 4 వరకు కటక్‌లో జరిగే 15 వ జాతీయ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్స్‌కు ఆంధ్రప్రదేశ్‌జట్టు యీ ఏలూరు పోటీలలోపెన్నికచేయబడుతుంది.

ఛాంపియన్‌షిప్‌లలో పాల్గొనగోరేవారు తమ దరఖాస్తులను శ్రీ జి. రాధాకృష్ణమూర్తి, గౌరవ కార్యదర్శి, ఆంధ్రరాష్ట్ర బాస్కెట్‌బాల్ అసోసియేషన్, 2/10 బ్రాడీపేట, గుంటూరు-2 చిరునామాకు పంపాలి.

రిఫరీలు అంపైర్ల పరీక్షగూడా యీఛాంపియన్ షిప్‌లోపే జరుగుతుంది. వివరాలు గౌరవ సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ. 6-45 మంగళగానం 6-55 అరుణోదయం 7-00 తుడిప్పాడల్‌గల్ 7-30 ప్రభాతగానం 8-00 మధురగీతం 8-15 తిరుప్పావై.

మ. 12-30 కీర్తనమాల 1-00 హిందుస్థానీ సంగీతం 1-30 గానమంజరి 1-50 గీతమంజరి 2-10 మెల్లిశై 2-25 గాత్ర సంగీతం 3-00 బి ఎలె.

సా. 5-30 రంగమణి విజయరాఘవన్ 6-20 గ్రామస్థులకు 7-30 రంగనాయకి రాజగోపాల్ వీణ 8-00 కె వి. కృష్ణన్ 9-00 కె వి. కృష్ణన్ 9-30 నాటకం (తమిళం) 9-45 హరికథ 10-30 (ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీటర్లు)

ఉ. 6-45 ఎ ఎలె 7-15 సంగీత మంజరి 7-30 కీర్తనలు సుబ్రహ్మణ్య అయ్యర్ 8-15 ఎ ఎలె.

(211.3, 41.90 మీ.)

మ. 10-45 ఆలవిరుపు 11-30 మలయాళ కదంబ కార్యక్రమము 12-00 కన్నడ కదంబ కార్యక్రమము 12-30 (తిరుచ్చినుండి రిలే) 1-00 వాద్యగోష్ఠి 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 పాపులర్ 3-00 సంక్షిప్త శబ్దచిత్రం (తమిళం).

(211.3, 60.98 మీ)

సా. 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ ఎలె 6-35 రంగమణి విజయరాఘవన్ 7-15 క్లాసికెట్ : 7-30 (తిరుచ్చినుండి రిలే) 7-45 ఎ ఎలె 8-30 రంగనాయకి రాజగోపాల్ వీణ 9-30 పాశ్చాత్య సంగీతం 10-35 (ప్రసార సమాప్తి.

కార్యదర్శికి (వాపిపొందవచ్చు.

మారథన్‌లో కొత్త జాతీయ రికార్డు

పటియాలా, నవంబరు 12 : పంజాబ్‌కు చెందినజమేదార్ ఛత్రసింగ్ పశ్చిమప్రాంతీయ పటాలం అథ్లెటిక్ పోటీలలో మారథన్ రేసులో కొత్త జాతీయ రికార్డును నెలకొల్పారు.

20 మైళ్ల 38.5 గజాలదూరాన్ని ఆయన 2 గంటల 25 నిముషాలు 20 సెకండ్లలో ముగించారు. వెలాకటి రికార్డును 2 గంటల 25 నిముషాల 32.8 సెకండ్ల—బాలకృష్ణన్ నెలకొల్పి ఉన్నారు.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, నవంబర్ 13 : శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1. తెల్ల జొన్నలు	85/88
2. పసుపు జొన్నలు	
3. పచ్చ జొన్నలు	45/55
4. పసుపు	160/188
5. కందులు	95/100
6. ఎర్రకందులు (పప్పు)	94/95
7. పెసలు	76/80
8. మినుములు	58/65.25
9. అలసంలు	
10. శనగలు	105/110
11. ఉలవలు	58/66
12. బెలము	55/73
13. మిరి	165/260
14. చింతపండు	65/110
15. ఉల్లిగడ్డ	35/44
16. గోధుమలు	140/150
17. ఎర్రగోధుమలు	
18. మక్క గోధుమలు	
19. కుసుమలు	72/75
20. నువ్వులు	130/160
21. ఇలాతి పలుకు చిన్నది	87/90
22. ఇలాతి పప్పు పెద్ది	128/155
23. ఆముదాలు	79/80
24. వత్తి గింజలు	38/46
25. మంచిమాని(10కి.	23.25/23.50
26. పెద్ద కందిపప్పు	130.00
27. చిన్న కందిపప్పు	125.00
28. మినపపప్పు	81.50/86.00
29. పెసరపప్పు	100.00
30. శనగపప్పు	
31. సిరిశనగపప్పు	120/125
32. అలక పప్పు	
33. ధనియాలు	280/293
34. ఇలాతికాయ	70/82

వెండి మార్కెట్

హైదరాబాద్, నవంబర్ 13: సమ్మద్రాజ రామప్పలుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు: 42080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 253—00
2. వెండి 10 గ్రాములు రు. 2—60

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, నవంబర్ 13

వెండి కిలోగ్రాం	రు. 260.00
వెండి చిల్లరధర (10 గ్రాములకు)	రు. 2.64

వేరుశనగ నూనె

మద్రాస గిడ్డంగివద్ద చిల్లరగా (100 కిలోగ్రాములకు రేటు

	రు. 225.00

వేరుశనగ కాయలు

80 కిలోగ్రాం

బోల్డు సుపీరియర్ కోడై ఎలాటి	రు. 90.00

ఆముదం

(100 కిలో గ్రాం)

తిరువత్తూరు	రు. 202.00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రాం)

క్విలన్ యం. యన్.	రు. 50.50
ఆలోవ్	రు. 49.50
రాజా	రు. 50.00

వేరుశనగ పిండి

(—)72కిలోగ్రాముల లారీ) రు. 30.50

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, నవంబరు 12 : భారత యూనిట్ ట్రస్ట్ యూనిట్ అమ్మకపు ధర యూనిట్ ఒకటికి రు.10-50 రేపుగూడా యిదే ధర ఉంటుంది.

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, నవంబర్ 12: డిసెంబరు వాయిదా ధరలు నేడు: ఇలా వున్నవి:

(ప్రారంభం ధర	31.78
ముగింపు ధర	31.76

రేపు కొత్తూరు సభ

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, నవంబరు 11 : శ్రీ క్రొవ్విడి లింగరాజు షష్టిపూర్తి వేడుకలు రేపు రాజమహేంద్రవరం (ప్రజలు శ్రీ లింగరాజదంపతుల సభినందించి, చరిత్రాత్మకంగా గౌరవించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు శాసనసభ్యుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ తెన్నేటి సత్యనారాయణ శ్రీ లింగరాజ నాశీర్వదించి లోకమాన్యతిలకుని షష్టిపూర్తి గుర్తుకుతెచ్చారు. శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ ఆంధ్రదేశపు రాజకీయాలలో చిరకాలంగా నాయకత్వం వహించి తూర్పుగోదావరియేవని, స్వర్గీయ సాంబమూర్తి నాయకత్వాన పూర్వగోదావరి ఆంధ్ర రాజకీయరంగంలో అగ్రగామిగా వుండినదనీ, ఆయన కోవలోనివ్యక్తి శ్రీ లింగరాజు అని అభివర్ణించారు. డా. ఎం. సి. కృష్ణారావు శ్రీ లింగరాజుకూ తమకూగల చిరకాల సహచరత్వమూ స్నేహమూ స్మరించి శ్రీ లింగరాజును ఆశీర్వదించారు. శ్రీ వాడ్రేవు జగ్గరాజు, శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ, శ్రీ దంటు భాస్కరరావు, డా. తోటేటి కవికరాజు (ప్రభృతులు శ్రీ లింగరాజు సభినందించి శ్రీ లింగరాజు తిరిగి తూర్పుగోదావరికి పూర్వ రాజకీయజవ్వనత్వాన్ని అర్పించ కృషి చేయాలన్నారు. శ్రీ కుందూరి ఈశ్వరదత్తు (ప్రత్యేకంగా వ్రాసిన జాబును శ్రీ మద్దూరి శివరామకృష్ణయ్య (షష్టిపూర్తి నిర్వహణ సంఘాధ్యక్షులు) చదివారు. వీరే ముందుగా పెద్దలకూ ఆహ్వానితులకూ శ్రీ లింగరాజు దంపతులకూ శ్రీ బ్రహ్మయ్యగారికీ స్వాగతం చెప్పారు. శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు తమ అధ్యక్ష (ప్రసంగంలో చిన్నవాడు 'ఘంటసాలలో తా మిద్దరూ ఎంత చవగా అన్నదమ్ములవలె మెలగినదీ వివరించారు' వయసులోనూ–పాండవులోనూ–ఇప్పుడు సదవిలోనూగూడ తానే పెద్దగుటవల్ల తాము శ్రీ లింగరాజున కప్పగారినేనని చమత్కరించారు.

కళారంగంలో, సాంస్కృతిక రంగంలో, సాహిత్యరంగంలో, రాజకీయ రంగంలోకూడ, చిరకాలంగా రాజమండ్రి ఆంధ్ర (ప్రజకంతకూ తలమానిక్యంవలె ఉజ్వలంగా (ప్రకాసించిందన్నారు.

రాజమండ్రిలో వుండిన ఆంధ్రభీష్ములు న్యాయవాది సుబ్బారావుపంతులు దీర్ఘకాలం అఖిలభారత కాంగ్రెసు (ప్రధానకార్యదర్శిగా వుండుట, ఆంధ్రకేసరి (ప్రకాశంపంతులు బడిచదువుమొదట రాష్ట్ర వాయకత్వం వరకూ రాజమండ్రినుంచే వరవడిపెట్టడం చిరస్మరణీయములు చరిత్రాత్మకములున్నారు.

తాము రెండవతరంకు చెందిన కాంగ్రెసు వాదినని, శ్రీ లింగరాజు తమ చిన్నతమ్ముడనీ వాక్రుచ్చుతూ, శ్రీ లింగరాజు మాతామహులు స్వర్గీయ జయరాం వరసింహంగారు ఉగ్రనరసింహోపాసకులని, చాల కోపిష్ఠిగా వుండే వారనీ, వారి ఉగ్రావతార వారసత్వం శ్రీ లింగరాజు శరీరంలో లేకపోయినా, కలంలోకి వచ్చిందనీ చమత్కరించారు. శ్రీ లింగరాజు కలం వాడి తగ్గించాలని సలహా యిచ్చారు. తమకు షష్టిపూర్తి అయినతర్వాత పదవు లొచ్చినట్లు శ్రీ లింగరాజుకి త్వరలో మంచి ఉన్నత పదవి రాగలదనే విశ్వాసం వెల్లడించారు.

నిర్వహణసంఘ కార్యదర్శి శ్రీ గంధం నీలాదామాంజనేయులు సందర్భసమయోచితంగా చేశారు. శ్రీ లింగరాజు కుమారుడు శ్రీ సత్యనారాయణ తమ గృహంలో విందుచేశారు.

లీహోరు గవర్నరు శ్రీ అనంతశయనం అయ్యంగార్, కేంద్రమంత్రులు శ్రీ దామోదరం సంజీవయ్య, శ్రీ వీలం సంజీవరెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీయుతులు డా. బూర్గుల రామకృష్ణారావు, డా. బెజవాడ గోపాలరెడ్డి, కె. ఆర్. కరంత్, కె. మాధవమీనన్, ఎస్. బి. పి. పట్టాభిరామారావు మొదలగింటి తిరుమలరావు, జె. వి. నరసింగరావు, రుద్రరాజు రామలింగరాజు, నాదిళ్ల గోపాలకృష్ణయ్య, బాబ్జాం శ్రీ రామమూర్తి (ప్రభృతులు పంపిన శుభ సందేశాలను శ్రీ మంచిరాజు చంద్రశేఖరం చదివారు. కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి శ్రీ లింగరాజును స్వయంగా అభినందించారు.

నిన్న ఉదయం శ్రీ లింగరాజు దంపతులు హోమంవగైరా చేస్తూవుండగా శ్రీ బ్రహ్మయ్య, శ్రీ నండూరి శేషగిరిరావు శ్రీ అవసరాల రామారావు, డా. కె. ఎల్. నరసింహారావు (ప్రభృతులాశీర్వదించారు.

శ్రీ లింగరాజు దంపతులను రాజమండ్రి పురప్రధానవీధులలో సన్నాయిగానముతో ఊరేగింపుతో పురపాలక సభాభవనమునకు కాంగ్రెసుమండల సంఘాధ్యక్షులు, పట్టణ కాంగ్రెసు యువజన కాంగ్రెసుకార్యదర్శులూ, పత్రికారచయితలూ, వెంటనడవి తోడ్కొని వచ్చేటప్పుడు, బజారులో (ప్రజలు వారిని పూలమాలాలంకృతులనుచేసి సత్కరించారు.

అభినందనసభ వేదోక్త ఆశీస్సులతో, వందేమాతరం గేయాలాపనతో (ప్రారంభింపబడినది. పట్టణ కాంగ్రెసు తరపున శ్రీ నలుమూరి పోతరాజు (అధ్యక్షులు), రెండవమండలకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎలమంచిలి కృష్ణమూర్తి, మూడవమండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రాయవరపు వెంకట్రావు, నాల్గవమండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ లంక రాములు, శాసన సభ్యులు శ్రీ పోతుల వీరభద్రరావు, కలప వర్తకులు శ్రీ ఉండవల్లి వెంకటసుబ్బారావు, శ్రీ ఉండవల్లి శంకర కోటేశ్వరరావు, నిరేశలింగపురమందిరం తరపున శ్రీ వనం నాగేశ్వరరావు ఆయిదవమండల కాంగ్రెసు (ప్రముఖులు శ్రీ ఎ. రామల్లన్న, శ్రీ బార్లగడ్డ వెంకటస్వామి, శ్రీ కొత్త సూర్యనారాయణ, శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ, ధనశేశ్వర పంచాయితీ అధ్యక్షులు శ్రీ ఉడతా శేషగిరిరావు, శ్రీ (గంధి నాగభూషణం, శ్రీ తుందర కొండలరావు (మురమండసార్పంచి) శ్రీ పీతల శిష్యయ్యగారలు కొందరు దంపతులిద్దరకూ, కొందరు శ్రీ లింగరాజుకూ (శ్రీ ఎలమంచిలి కృష్ణమూర్తి, శ్రీ బ్రహ్మయ్యకు కూడా) నూతనవస్త్రములనూ, కొందరు చేతికర్ర, రజతపాత్ర బుద్ధవిగ్రహం వంటివి బహూకరించి సత్కరించారు. పట్టణంలోని పలు సంస్థల (ప్రతినిధులు పూలమాలలు వేశారు. అభినందనపత్రాలు చదివి సమర్పించారు. శతావధాని శ్రీ మంటిం బుచ్చిలింగశాస్త్రి ఆశీర్వచన పద్యరత్నాలను, పారిజాతుల తరపున శ్రీ కుసుమ నాగన్న పద్యరత్నాలను చదివి సమర్పించారు.

హైదరాబాదు నుండి శాసనసభ్యుడు శ్రీ పాతుడి వీరభద్రరావు అధ్యక్షతను ఉపాహారవిందుచేసి, అభినందనపత్రం సమర్పించారు. శ్రీ బుజ్జు సీతారాము శాస్త్రి–శ్రీ బొడ్డు సింహాచలం–శ్రీ దామెర్ల వెంకటరావు–శ్రీ ముమ్మకట్ల సత్యనారాయణ (ప్రభృతులు తమ అభినందనలు తెల్పుతూ (ప్రసంగించారు. (స్వ. వి.)

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు; ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

ఆదివారం, నవంబరు 15

హైదరాబాద్ - ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6-30 మ (ప్రభాతం 6-45 (విజయవాడనుండి రిలే) 7-15 సంకీర్తనం 7-30 ఆమరవాణి 7-45 సుబద్ర సంగీత: 8-15 లలిత సంగీత: 8-30 మరాటీ శ్రోతలకు 9-00 బచ్చాంకేలిని 9-30 కన్నడ శ్రోతలకు 10-00 వర్గం.

మ. 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి 2-00 ప్రదేశిక్ సుగం సంగీత్ 2-20 బాలవినోదం 3-00 విజయవాడవలె.

సా. 6-00 స్థానిక (ప్రకటనలు 6-20 బి ఎలె 7-15 బి ఎలె 7-30 నగరవాణి 7-45 బి ఎలె 8-15 చిత్రసీమ 8-45 (ప్రసంగం (ఉర్దూ) 9-30 ఎం. పి. పావర్ : తుమ్రీ 9-45 నవరస్ 10-35 (ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

కడప

(265.5 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రాత్రి 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ. 6-30 ఎ ఎలె 7-45 (ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

8-00 ఎ ఎలె 8-30 బుర్రిలక్ష్మీనాయుడు.

(42.02 మీటర్లు)

మ. 12-30 ఎ ఎలె 2-10 వీణధనం: వీణ 2-20 ఎ ఎలె.

(60.12 మీటర్లు)

సా. 6-00 ఎ ఎలె 6-20 (గామస్థుల కార్యక్రమం 7-30 వాద్యగోష్ఠి 8-00 ఎ ఎలె 8-45 కె. ఆర్ గణపతి: వేణువు 8-55 ఎ ఎలె 9-30 సంగీతామృతం 10-30 ఎ ఎలె 10-35 (ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6-30 శుభోదయం 6-45 భక్తి రంజని: 7-15 సంగీత శిక్షణ 7-30 (హైదరాబాద్‌నుండి రిలే) 7-45 సుబద్ర సంగీత్ 8-15 ప్రాంజలి 8-30 పాలవెల్లి.

మ 12-30 బొడ్డపాటి శీతా మహాలక్ష్మి: వయొలిన్ 1-00 (హైదరాబాద్ నుండి రిలే) 3-00 చేతుసందేశం (నాటిక.)

సా. 6-00 స్థానిక (ప్రకటనలు 6-20 (గామస్థుల కార్యక్రమం 7-30 ఫిల్మ్ సంగీతం 7-45 (ప్రసంగము వానిలాల గోపాల కృష్ణయ్య 8-00 వింబమూరి లక్ష్మి 9-30 మంచుకొండ–నిర్గుణలాలి 9-45 లలిత సంగీతం 10-00 బొడ్డపాటి సీతా మహాలక్ష్మి: వయొలిన్ 10-35 (ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ. 6-45 మంగళగానం 6-55 అరుణోదయం 7-00 తుడిప్పాడల్‌గల్ 7-30 ప్రభాతగానం 8-00 మధురగీతం 8-15 తిరుప్పావై.

మ. 12-30 కీర్తనమాల 1-00 హిందుస్థానీ సంగీతం 1-30 గానమంజరి 1-50 గీతమంజరి 2-10 మెల్లిశై 2-25 గాత్ర సంగీతం 3-00 బి ఎలె.

సా. 5-30 రంగమణి విజయరాఘవన్ 6-20 (గామస్థులకు 7-30 రంగనాయకి రాజగోపాల్ వీణ 8-00 కె వి. కృష్ణన్ 9-00 కె వి. కృష్ణన్ 9-30 నాటకం (తమిళం) 9-45 హరికథ 10-30 (ప్రసార సమాప్తి, జనగణమన.

ప్రతిప్రాంతం యావద్దేశ క్షేమానికై పాటుబడాలి

ప్రస్తుత అనుభవం నేర్పిన గుణపాఠం ఇదేనని నందా ఉద్ఘాటన

జైపూర్, నవంబరు 12: ప్రస్తుతపు ఆహారకొరత, ధరల పెరుగుదల అనుభవంతో మనం నేర్చుకొన్న గుణపాఠం ఏదైనా వుంటే అది దేశంలో ప్రతిభాగం దేశం అంతటి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలన్నదే. దానిని విస్మరించామంటే మన ఉనికికే ముప్పు అని దేశీయ వ్యవహారాలమంత్రి గుల్జారీలాల్ నందా అన్నారు.

ప్రజల ఇబ్బందులను అవకాశంగా తీసుకొని, అల్లకల్లోలం కలిగించి రాజకీయ ప్రయోజనాలు సాధించదలిచేవారిని సహించేదిలేదని, కఠినమైన చర్య తీసుకొంటామని శ్రీ నందా హెచ్చరించారు.

గాంధి, నెహ్రూలు రూపొందించిన ఆశయాలు పెట్టుకొని కృషిచేసే ప్రభుత్వంఏదీ సామాన్య మాంపుని అవసరాలను నిర్లక్ష్యం చేయజాలదనీ, ఆ అవసరాలు తీర్చటమే ఈ ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమనికూడా శ్రీ నందా అన్నారు.

శ్రీ నందా ఉత్తర ప్రాంతీయమండలి సమావేశాన్ని నేడు ప్రారంభించారు. రెండు రోజులపాటు జరిగే ఈ సమావేశానికి కాశ్మీర్ ప్రథమమంత్రి జి. ఎం. సాదిక్, పంజాబ్ ముఖ్యమంత్రి రామ్ కిషన్, రాజస్థాన్ ముఖ్యమంత్రి మోహన్‌లాల్ సుఖాదియా హిమాచలప్రదేశ్ లెఫ్టినెంట్ గవర్నర్ భగవాన్ సహాయ్, ఢిల్లీ మేయరు బాబా బచిత్తర్ సింగ్ ప్రభృతులు హాజరవుతున్నారు.

శ్రీ నందా ఇంకా ఇట్లా అన్నారు: ఈనాడు దేశపు ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఒక్క ఆ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినవి మాత్రమేకాదు. దేశం అంతటికీ సంబంధించినవి వట్టివి. మనకు ఆ దృష్టి లేకపోతే మనదేశ సమగ్రతే దెబ్బతింటుంది. చట్టబద్ధంగా, శాంతియుతంగా వ్యవహరిస్తూ ఎవరే అభిప్రాయం వెల్లడించినా ఆక్షేపణలేదు. కాని అజ్ఞానంవల్లగానీ లేదా కోరి కావాలనిగానీ శాంతిభద్రతలకు భంగం కలిగించి, దేశపురోగతికి ప్రతిబంధకం ఏర్పరచే వారినుంచి ప్రజలను కాపాడటానికి ప్రభుత్వం దృఢంగా వ్యవహరించుతుంది.

దేశమంతటా అత్యవసర పదార్థాలు సరసమైన ధరలకు లభించేటట్టు పంపిణీ పద్ధతిని తీర్చి దిద్దేందుకు వివిధ చర్యలు తీసుకోవాలి. ఉత్పత్తి అధికం అయేటట్టు సర్వదా యత్నించాలి.

ఈ ధరల సమస్యను సంబాళించటంలోనూ, వాల్గవ ప్రణాళిక పథకాలను అమలుజరపటంలోనూ మీపై చాలా బాధ్యతలు వున్నాయి. అన్నింటికంటే ముఖ్యమైనది పటిష్టమైన పరిశుద్ధమైనదీ, సమర్థమైనదీ 'సత్వర చర్య తీసుకోగలదీ' అనే భావం కలిగించటం. అధికారాలు దురుపయోగం దుర్వినియోగంకాకుండా జాగ్రత్తవహించాలి. అవినీతిని నిర్మూలించితే ఎంతో వృథావ్యయం తప్పిపోయి డబ్బు మిగులుతుంది. ప్రభుత్వం ప్రజాభిమానానికి పాత్రమవుతుంది. కనుక అందుకై కృషిచేయటం చాలా అవసరం.

నెహ్రూ జయంతి ఏర్పాట్లు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 13: కీర్తిశేషులైన ప్రధాని శ్రీ నెహ్రూ మరణానంతరం హైదరాబాద్ వెడుతున్నారు. వారి పెంట ఆహారశాఖ ప్రత్యేక అదనపు కార్యదర్శి శ్రీ విశ్వనాథంకూడా వుంటారు.

బియ్యం నిల్వజేయడానికి ప్రభుత్వము యత్నిస్తున్నది. పచ్చిబియ్యం తగినన్ని ఉన్నాయి. కాని పచ్చిబియ్యానికి మాత్రము బ్బందిగావుంది. ఆంధ్రనుంచి రావలసిన 18 వేల టన్నులలో 3 వేల టన్నులు చేరాయి. మరో 4 వేల టన్నులను వాగనులకు ఎక్కిస్తున్నారు. తాడేపల్లిగూడెంనుంచి కొద్దిరోజుల్లో ఇవి చేరగలవు. రోజుకు 400 టన్నులచొప్పున ఒరిస్సానుంచి బియ్యం రానున్నాయి. సర్వాలవల్ల తంజావూరునుండి ఉప్పుడుబియ్యం రవాణాకు అంతరాయం ఏర్పడింది. తంజావూరునుండి ఇంతవరకు 5 వేల టన్నుల ఉప్పుడుబియ్యం చేరాయి. మరో 4వేల టన్నులు కొద్దిరోజుల్లో వస్తాయి. తంజావూరునుండి వచ్చే ధాన్యమును ఉప్పుడు బియ్యంగా తయారుచేయించుటకు పౌరసరఫరాశాఖవారు నగరములోనే ఏర్పాటు చేస్తున్నారు. పూనమల్లిలోని బియ్యం మరలను ఇందుకు వినియోగించదలచారు.

అమెరికానుండి గోధుమ ఓడలు

మద్రాస్, నవంబర్ 12: అమెరికానుండి 15 వేల టన్నుల గోధుమలతో మూడు ఓడలు మద్రాస్ చేరుతాయి. ఇంతవరకు 12 వేల టన్నుల ఓడలనుండి దింపారు. మరో 3వేల టన్నుల గోధుమలతో నాలుగు ఓడలు త్వరలో చెన్నపురి చేరి వున్నాయి. ప్రాంతీయ ఆహార డైరెక్టరు సరుకును అయిదారు రాష్ట్రాలకు కేటాయిస్తున్నారు. మద్రాస్ జరుగుతున్న వెంకు 25 వేల టన్నుల గోధుమను అడిగింది.

ప్రపంచంలో చైనా సంగతి

ముగ్గురు ముఖ్యుల అభిప్రాయాలు

న్యూయార్కు, నవంబరు 12: 'ప్రపంచంలో చైనా సంగతి'ని గురించి ముగ్గురు ముఖ్యవ్యక్తులు వెల్లడించిన అభిప్రాయాలను "కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ సిస్టం" వారు టెలివిజన్‌ద్వారా ప్రసారంచేశారు.

ఈ ముగ్గురు భారత ప్రధాని శ్రీ శాస్త్రి; పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్; కోమింటాంగ్ చైనా నాయకుడు శ్రీ చాంగ్‌కైషేక్‌లు.

చైనాతో యుద్ధపు పద్ధతులలో వ్యవహరించడం తమపద్ధతికాదని, చైనాతో పెద్ద ఎత్తు యుద్ధం రాకుండా చేసుకొనడం తమ అభిమతమని, అయితే యుద్ధమే వస్తే భారతదేశం వెనుదీయదని ప్రధాని శ్రీ శాస్త్రి అన్నారు.

"యుద్ధమేవస్తే, ధైర్యంతో, సాహసంతో దానిని ఎదుర్కొనగలము" అని కూడ శ్రీ శాస్త్రి చెప్పారు.

అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ చైనాతో సంబంధాలు పెట్టుకోకుండావుండి లాభం లేదన్నారు. 70కోట్లమంది ప్రజతో సంబంధం పెట్టుకోకుండా వుండటం అమెరికాకు క్షేమం కాదని హెచ్చరించారు.

చైనాకు సమితిలో ప్రవేశం కల్పిస్తే, అప్పుడు అన్ని విషయాలనుగురించి ఆదేశం ప్రతినిధులతో చర్చించగల సావకాశం లభిస్తుంది. అందువల్ల ఏదో కొంతమేలు జరగవచ్చు" అని గూడ శ్రీ అయూబ్‌ఖాన్ అన్నారు.

శ్రీ ఛాంగ్‌కైషేక్ మాట్లాడుతూ, తాము తిరిగి చైనా ప్రధాన భూభాగంలో ప్రవేశించేలోజు వస్తుందన్నారు.

"అమెరికా-రెండు చైనాలు" అనే విషయంపై ఈ గోష్ఠి జరిగింది. ఇందులో బ్రిటిష్‌ప్రధాని శ్రీ విల్సన్, అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్, కెన్యాప్రధాని శ్రీ జోమో కెన్యాట్టా, ఇంకా ఇతరులు పాల్గొన్నారు.

పశువైద్యశాలకు విరాళం

మద్రాస్, నవంబర్ 12: కీ. శే. డాక్టర్ ఎ. శ్రీనివాస్ తమ యావత్తు స్థిర చరాస్తిని పేరేరిలోని పశువైద్యశాలకు వ్రాశారు. డాక్టర్ శ్రీనివాస్‌కు పెంపుడు జంతువులంటే అనంతప్రేమ వుండేది. ఈ విరాళములో వాటాలు రు. 45 వేలు, నగదు 29,452 లు, నాలుగు ఇళ్లు, ఒక కారు వున్నాయి.

భారతరక్షణల పెంపుకు బ్రిటన్ తోడ్పాటు

ఆర్థిక, నౌకారంగాలలో ముఖ్యంగా అవసరమని లండన్‌లో చవాన్ వివరణ

లండన్, నవంబర్ 11:

భారతదేశ రక్షణశక్తిని పెంపొందించటంలో, ముఖ్యంగా నౌకారంగంలోనూ, ఆర్థికసహాయం విషయంలోనూ, బ్రిటన్ తోడ్పడగలదని తాము విశ్వసిస్తున్నట్లు భారత రక్షణమంత్రి వై. బి. చవాన్ నేడిక్కడ అన్నారు.

ఈ విషయమై బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రతింపులకై శ్రీ చవాన్ నేడుదయం ఇక్కడికి వచ్చారు. ఈ సంప్రతింపులలో శ్రీ చవాన్‌కు తోడ్పడే పౌర సైనికోద్యోగులంతా గత ఆదివారమే ఇక్కడికి వచ్చివున్నారు.

లండన్ విమానాశ్రయంలో పత్రికావ్రతినిధులతో శ్రీ చవాన్ ఇట్లా అన్నారు: మా క్షణ అవసరాల విషయమై వేనుకున్న బృహత్పథకాలను బ్రిటిష్‌ప్రభుత్వంతో చర్చించటానికి నేను ఇక్కడికి వచ్చాను. వారు మాకు ముఖ్యంగా నౌకారంగంలోనూ, ఆర్థికవిషయంలోనూ సహాయం చేయగలరని నానమ్మకం.

బ్రిటన్‌నుంచి మీరు నౌకలుగానీ, జలాంతర్గాములుగానీ కొనే అవకాశం ఏమైనావున్నదా అని అడుగగా ఆయన ఇట్లాఅన్నారు: నౌకలను నిర్మించుకోవటంలో మాకు ఎక్కువ అనుభవం వుంది. బ్రిటన్ మాకు ఎంతో తోడ్పడగలదు. జలాంతర్గాములలోకూడా మాకు అనుభవం వుంది. ఏమి జరుగుతుందో చూద్దాము.

ప్రశ్న: (బ్రిటన్‌నుంచి విమానాలేమైనా కొనుక్కొంటారా?

జవాబు: ఆ ఉద్దేశంతో వేనిక్కడికిరాలేదు. కాని మీ విమానసరిశ్రమను తప్పక చూడాలని మాత్రం వుంది.

ప్రశ్న: రష్యా చైనాలమధ్య సంబంధాలు మెరుగయితే మీ దేశానికి మిగ్ ఫైటర్ల, శ్యాంక్రడ్‌ను నమ్ముట చేయటానికే, మిగ్ విమానాల ఫాక్టరీనికట్టించటానికీ ఆదేశంచేసిన వాగ్దానానికి ఏమైనా భంగం కలుగుతుందా?

జవాబు: మిగ్‌ల విషయమై జరిగిన ఒప్పందం శ్రీ క్రుశ్చేవ్ నేనూ వ్యక్తిగతంగా చేసుకున్నదికాదు. ఉభయ ప్రభుత్వాలమధ్య జరిగినట్టిది. వారు దానికి కట్టుబడి వుంటారనీ, బహుశా చైనాతో ఏదో సమాధానం కుదుర్చుకోవటానికే ప్రయత్నిస్తారని నా నమ్మకం.

శ్రీ చవాన్ ఇక్కడ పదిరోజులు వుంటారు. నేడు వెస్ట్‌మినిస్టర్‌లోని 'వీరసమాధి' సందర్శించి, టోపోరు అర్పించటంతో ఇక్కడ ఆయన కార్యక్రమం ఆరంభమయింది.

రేపు ఆయన కామన్వెల్త్ కార్యాలయానికి వెళ్ళి సంప్రతింపులు ప్రారంభించుతారు. ఆర్థిక వ్యవహారాల మంత్రి జార్జ్ బ్రౌన్, విమాన యానమంత్రి రాయ్ జెంకిన్స్, కామన్వెల్త్ మంత్రి ఆర్థర్ బాటన్‌లతోసంభాషిస్తారు. శుక్రవారంనాడు ప్రధాని విల్సన్‌నీ, ప్రతిపక్షనాయకుడు హ్యూమ్‌నీ కలుసుకొంటారు.

పరిమిత కుటుంబం ఆనందదాయకమైన కుటుంబం

వారు నెహ్రూ పిల్లలను ఏ విధముగా ప్రేమించేవారో, పిల్లలు కూడా ఆయన ప్రేమను, ఆప్యాయతను ఏ విధముగా స్వీకరించి, తమ ఆనందాన్ని వ్యక్తపరచేవారో మనందరికీ తెలిసిన విషయమే.

పిల్లల పాలన, పోషణ విషయములోను, ప్రేమతో వారి సంక్షేమానికి కృషి చేయడం విషయములోను శక్తివంచన లేకుండా మనం కృషిచేయవలెననే విషయం ఈ బాలల దిన సందర్భమున మనం మరియొక పర్యాయం జ్ఞాపకం చేసుకోవాలి. మొదటి మూడు, నాలుగు సంవత్సరాల వయస్సులోనే పిల్లలకు ఇటువంటి పాలన, పోషణ మరింత అవసరం. కుటుంబములో ఒక శిశువు జన్మించిన తరువాత, ఇంకొక శిశువు జన్మించడానికి తగిన వ్యవధి వున్నప్పుడే మన పిల్లలయెడల తగు శ్రద్ధను మనం తీసుకోగలుగుతాం.

దీనికి సులభమైన, ఆచరణీయమైన, సురక్షితమైన పద్ధతులు అనేకం వున్నాయి.

దీనిని గురించిన వివరములకు, సలహాలకు మీకు సమీపములో వుండే కుటుంబ సంక్షేమ నియంత్రణ కేంద్రాన్ని సందర్శించండి.

DA 64/394

దేవాలయాల యాజమాన్యం

ప్రభుత్వం ఆలోచనపై ప్రధాని వివరణ

అల్లాబాద్, నవంబరు 12: దేవాలయాల మతాదాయాల సంస్థల యాజమాన్యాన్ని సక్రమమార్గంలో పెట్టడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, ప్రజలకు వీనివలన లాభం కలిగేవిధంగా ఇవి నిర్వహింపబడేట్లు చూడాలని వాంఛిస్తున్నదని ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు ఇచ్చట నిశ్చయం చేశారు.

శ్రీ శాస్త్రి నేడు ఇచ్చట 1863 లో ఇద్దరు బ్రిటిష్ పౌరోద్యోగులు స్థాపించిన పుస్తక భాండాగార శతజయంతి ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇట్లా అన్నారు: "ప్రభుత్వం రామస్వామిఅయ్యర్ సంఘాన్ని ఇందువిమిత్తం నియమించింది. వారు తమ నివేదికను సమర్పించారు. ప్రభుత్వం ఇప్పుడు ఆ నివేదికను పరిశీలన చేస్తున్నది. ఇందులో ఎవరినిగాని బాధపెట్టాలని, ఎవరినిగాని కష్టపెట్టాలని ప్రభుత్వం ఉద్దేశించడంలేదు. కాని సమస్తం దేవాలయాలు నడుపబడుతున్న పద్ధతులలో మార్పురావాలని మాత్రం ప్రభుత్వం తలపోస్తున్నది. ఈ రకమైన వ్యవస్థలవలన ప్రజలకు ఎక్కువ ప్రయోజనం కల్గేవిధంగా ఈ పద్ధతులను మార్చవలసివుంది.

శ్రీ యోగీశ్వర యాజ్ఞవల్క్య జయంతి: లక్షార్చన

మద్రాసు, నవం 12: ఇక్కడ పెద్దవాయువీధిలో, పట్టాభిరామయ్య ఏర్పాటు చేసిన శ్రీ యాజ్ఞవల్క్య మఠములో శ్రీ యోగీశ్వర యాజ్ఞవల్క్య జయంతి, లక్షార్చన మహోత్సవాలు ప్రారంభింపబడినవి. ఈ ఉత్సవాలు 15 వ తేదీవరకు జరుగుతుంటవి.

బియ్యంకోసం మద్రాస్ మంత్రి హైదరాబాద్ ప్రయాణం

మద్రాస్, నవంబరు 12: ఆహారమంత్రి శ్రీ యన్. ఎస్. ఎస్. మంత్రాడియార్ ఆంధ్రనుంచి ఆహారధాన్యాల సరఫరాగూర్చి చర్చించుటకుగాను వచ్చే వారం హైదరాబాద్ వెడుతున్నారు. వారి పెంట ఆహారశాఖ ప్రత్యేక అదనపు కార్యదర్శి శ్రీ విశ్వనాథంకూడా వుంటారు.

బియ్యం నిల్వజేయడానికి ప్రభుత్వము యత్నిస్తున్నది. పచ్చిబియ్యం తగినన్ని ఉన్నాయి. కాని పచ్చిబియ్యానికి మాత్రము బ్బందిగావుంది. ఆంధ్రనుంచి రావలసిన 18 వేల టన్నులలో 3 వేల టన్నులు చేరాయి. మరో 4 వేల టన్నులను వాగనులకు ఎక్కిస్తున్నారు. తాడేపల్లిగూడెంనుంచి కొద్దిరోజుల్లో ఇవి చేరగలవు. రోజుకు 400 టన్నులచొప్పున ఒరిస్సానుంచి బియ్యం రానున్నాయి. సర్వాలవల్ల తంజావూరునుండి ఉప్పుడుబియ్యం రవాణాకు అంతరాయం ఏర్పడింది. తంజావూరునుండి ఇంతవరకు 5 వేల టన్నుల ఉప్పుడుబియ్యం చేరాయి. మరో 4వేల టన్నులు కొద్దిరోజుల్లో వస్తాయి. తంజావూరునుండి వచ్చే ధాన్యమును ఉప్పుడు బియ్యంగా తయారుచేయించుటకు పౌరసరఫరాశాఖవారు నగరములోనే ఏర్పాటు చేస్తున్నారు. పూనమల్లిలోని బియ్యం మరలను ఇందుకు వినియోగించదలచారు.

చక్కెరకు కొత్తధరలు

కొన్నిచోట్ల తగ్గింపు: ఆంధ్రకు రు.118.75లు

న్యూఢిల్లీ, నవంబరు 12: భారతప్రభుత్వం 1964-65 సీజనుకు క్రొత్తఎక్స్ ఫ్యాక్టరీ చక్కెర ధరలను ప్రకటించింది. ప్రాంతాలవారీగా వెంటనే అమలులోకివచ్చే ఈ ధరలు రు. 110 నుంచి రు. 129.25 పైవరకు వుంటున్నవి.

ఇప్పటివరకు క్వింటల్ 1 కి అమలులో వున్నధరలు రు 113.25 నుంచి రు 138 వరకు మాత్రమే. ఇవి ఇప్పుడు సవరించబడినవి సేల్‌కమిషన్ సిఫార్సుల ప్రకారంగా ఈ ధరల నిర్ణయం జరిగింది. ఈ ధరలు మద్రాసు కేరళ, పుదుచేరి, ఒరిస్సాలకు సంబంధించినంత వరకు రు 5 నుంచి రు 7 వరకు అధికమే. కాని రాజస్థాన్ విషయంలో రు 8 తక్కువ. మిగతా మార్పులు స్వల్పమైనవి. ఆంధ్రకు రు 118.75 పై. నిర్ణయించారు.

చక్కెర విల్లధరలు ఇకనుంచి కొన్నిచోట్ల కిలో 1 కి రెండు పైసలు పెరిగి ఇంకచోట్ల రెండుపైసలు తగ్గుతాయి:

మద్రాసు, ఒరిస్సా, పుదుచేరి, కేరళలలో ఇకనుంచి క్వింటల్ 1 కి రేటు రు 123 అనులలో వుంటుంది. రాజస్థాన్, పంజాబ్, లలో రు 129.25 పై. వుంటుంది. అస్సాంలో రు 126.

ఈ ప్రకటించిన ధరలు డి-29 గ్రేడు సర్టిఫికేట్లు, మేలు, పౌరకాం చక్కెర విషయంలో ప్రీమియం, డిస్కౌంట్, కూడ నిర్ణయించబడినవి. పెరిగిన ధరలు పెచ్చరింపు దృష్టిలో వుంచుకుని ఈ నిర్ణయాలు జరిగాయి. బిహార్, యు. పి. లలో విల్లధరలు మారాయి.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 46

Applications are invited for undermentioned posts. Age as on 1.1.1964 for all items except item No. 24 must be within the prescribed age limits. Relaxable for Government servants, except where otherwise specified. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and upto 45 years for displaced persons from East Pakistan migrated on or after 1.1.1964. No relaxation for others save in exceptional circumstances and will in no case be relaxed beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelope for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bona fide displaced persons from East Pakistan migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview.

Closing date for receipt of applications with treasury receipt or crossed Indian Postal Order for Rs. 7.50 p (Rs. 1.87 p for Scheduled Castes and Scheduled Tribes) 14th December, 1964 (28th December, 1964 for applicants from abroad).

Post at S. No. 13(a) permanent. Posts at S. Nos. 12(c), 17, 18, 19, and one post at S. No. 12(b) permanent but appointment on temporary basis. Posts at S. Nos. 1, 11, 12(a), 21, and three posts at S. No. 12(b) temporary, but likely to be made permanent. Posts at S. Nos. 2, 3, 4, 5, 6, 7, 8, 9, 13(b), 14, 15, 16, 20, 22 and 23 temporary but likely to continue. Posts at S. No. 10 temporary.

Posts at S. No. 22, one post at S. No. 8 and two posts at S. No. 24 reserved for Scheduled Castes/Scheduled Tribes; posts at S. Nos. 2, 16, 23, two posts at S. No. 3 and one post at S. No. 9 reserved for Scheduled Castes; two posts at S. No. 4 reserved for Scheduled Tribes candidates, if such suitable candidates available, otherwise treated as unreserved.

1. ONE CHIEF DESIGN ENGINEER, NATIONAL SUGAR INSTITUTE, KANPUR, MINISTRY OF FOOD & AGRICULTURE. Pay Rs. 1300—60—1600. Age 50 years & below. Qualifications essential (i) Degree in Mechanical Engineering of a recognised University or equivalent. (ii) About 7 years' practical experience of Sugar Engineering and designing of Sugar Machinery or Chemical Plant.

2. ONE ASSISTANT PROFESSOR IN ELECTRICAL ENGINEERING (EXECUTIVE ENGINEER E/M), COLLEGE OF MILITARY ENGINEERING, KIRKEE, MINISTRY OF DEFENCE. Pay Rs. 700—40—1100—50/2—1250. Age preferably below 40 years. Qualifications essential (i) First class degree in Electrical Engineering from a recognised University or equivalent. (ii) About five years' teaching and/or practical experience in a responsible position.

3. FOUR ASSISTANT EXECUTIVE ENGINEERS (LECTURERS IN ELECTRICAL ENGINEERING), COLLEGE OF MILITARY ENGINEERING, KIRKEE, MINISTRY OF DEFENCE. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 35 years & below. Qualifications essential (i) At least a second class degree in Electrical Engineering from a recognised University or equivalent. (ii) About three years' teaching and/or practical experience in Electrical Engineering in a responsible position.

4. FOUR ASSISTANT EXECUTIVE ENGINEERS (LECTURERS IN MECHANICAL ENGINEERING), COLLEGE OF MILITARY ENGINEERING, KIRKEE, MINISTRY OF DEFENCE. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 35 years & below. Qualifications essential (i) At least a second class degree in Mechanical Engineering from a recognised University or equivalent. (ii) About three years' teaching and/or practical experience in Mechanical Engineering in a responsible position.

5. ONE ASSISTANT EXECUTIVE ENGINEER (LECTURER IN CIVIL ENGINEERING), COLLEGE OF MILITARY ENGINEERING, KIRKEE, MINISTRY OF DEFENCE. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 35 years & below. Qualifications essential (i) At least a second class degree in Civil Engineering from a recognised University or equivalent. (ii) About three years' teaching and/or practical experience in Civil Engineering in a responsible position.

6. ONE ASSISTANT TECHNICAL OFFICER (TELE-COMMUNICATION), MINISTRY OF HOME AFFAIRS. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 30 years & below. Qualifications essential: Degree in Tele-communication Engineering *OR* in Electrical Engineering with tele-communication as special subject *OR* Master's degree in Physics with Wireless as special subject *OR* Post-graduate Diploma in Tele-communication Engineering of a recognised Institute or equivalent.

7. ONE ASSISTANT TECHNICAL OFFICER (SOUND ENGINEERING), MINISTRY OF HOME AFFAIRS. Pay 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 30 years & below. Qualifications essential: Degree in Science with Diploma in Sound Engineering of a recognised University/Institution. *OR* Degree in Sound Engineering of a recognised University.

8. TWO WORKS MANAGERS (ONE FOR MODEL CARPENTRY UNIT AND ANOTHER FOR MODEL BLACKSMITHY UNIT), DEPARTMENT OF INDUSTRIES, GOVERNMENT OF TRIPURA. Pay Rs. 300—30—510—EB—30—750—EB—30—900. Age 45 years & below. Qualifications essential (i) Degree or Diploma in Engineering or Technology from a recognised University/Institution. (ii) About three years' experience in an engineering workshop.

9. THREE PROFESSIONAL ASSISTANTS (FOREMEN) IN THE INDIA METEOROLOGICAL DEPARTMENT. Pay Rs. 325—15—475—EB—20—575. Age 30 years & below. Qualifications essential: Degree in Electrical/Mechanical Engineering of a recognised University with some practical experience of supervisory work in a recognised workshop. *OR* Diploma in Electrical/Mechanical Engineering from a recognised Institution with about three years' practical experience of supervisory work in a recognised workshop.

10. 27 CIVILIAN GLIDING INSTRUCTORS FOR NCC AIR WING UNITS, DIRECTORATE GENERAL, NATIONAL CADET CORPS, MINISTRY OF DEFENCE. Pay Rs. 350—25—575. Age 35 years & below for all including Government servants. Qualifications essential (i) Intermediate. (ii) 200 hours of experience on glider as a Pilot-in-Command of which 50 hours in dual instructional flying as Instructor. *OR* Commercial Pilot 'B' Licence with minimum of 50 hours experience on Glider as Pilot-in-Command of which 25 hours in dual instructional flying as instructor. *OR* Pilot's 'A' Licence with a minimum of 100 hours experience on glider as Pilot-in-Command of which 50 hours in dual instructional flying as instructor. (iii) Experience of instructing of Primary, Secondary or High performance gliders.

11. ONE PROFESSOR OF PHYSICAL CHEMISTRY, NATIONAL SUGAR INSTITUTE, KANPUR. Pay Rs. 1300—60—1600. Age 50 years & below. Qualifications essential (i) M.Sc. degree in Physical Chemistry or Chemistry or equivalent. (ii) About seven years' research experience in Physical Chemistry, preferably in Physico-Chemical aspects of sugar manufacture and in analytical methods of sugar analysis.

12. (a) ONE SCIENTIFIC OFFICER, (b) FOUR BOTANISTS, AND (c) ONE CURATOR, CENTRAL NATIONAL HERBARIUM, BOTANICAL SURVEY OF INDIA, MINISTRY OF EDUCATION. Pay Post (a) Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Posts (b) & (c) Rs. 350—25—500—30—590—EB—30—800. Age 35 years & below. Qualifications essential (i) Second class M.Sc. degree in Botany or equivalent. (ii) For post (a) Research experience in taxonomy of any of the branches of Botany, as evidenced by published papers. For posts (b) & (c) Research experience in Plant Taxonomy (including cyto-taxonomy for posts at (b)] of any of the following branches of Botany (i) Algae (ii) Fungi (iii) Bryophytes/Pteridophytes (iv) Angiosperms/Gymnosperm as evidenced by published papers. (iii) Experience of plant collection in the field.

13. (a) ONE ASSISTANT MYCOLOGIST AND (b) ONE ASSISTANT MYCOLOGIST (RUST), INDIAN INSTITUTE OF SUGARCANE RESEARCH, LUCKNOW, MINISTRY OF FOOD & AGRICULTURE. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 35 years & below. Qualifications essential (i) M.Sc. degree in Botany or Agriculture with specialisation in Plant Pathology or Associateship of I.A.R.I. in Plant Pathology and Mycology or Degree in Science or Agriculture with Post-graduate Diploma in Plant Pathology. (ii) About two years' research experience in diseases of sugarcane, as evidenced by published papers.

14. THREE SENIOR RESEARCH ASSISTANTS, BOTANY DIVISION, INDIAN AGRICULTURAL RESEARCH INSTITUTE, NEW DELHI. Pay Rs. 325—15—475—EB—20—575. Age 30 years & below. Qualifications essential: M.Sc. degree in Botany or Agriculture or Associate I.A.R.I. with specialisation in Plant Physiology or Plant Biochemistry.

15. TWO RESEARCH ASSISTANTS (CHEMISTRY), CENTRAL HINDI DIRECTORATE, MINISTRY OF EDUCATION. Pay Rs. 325—15—475—EB—20—575. Age 35 years & below. Qualifications essential (i) M.Sc. with specialisation in Analytical *OR* Industrial Chemistry and with sound knowledge of Hindi and English. (ii) Experience of terminological work.

16. ONE DAIRY CHEMIST, DELHI MILK SCHEME. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 35 years & below. Qualifications essential (i) A degree in Dairying or Food Technology or M.Sc. in Chemistry/Biochemistry/Dairy Chemistry or equivalent. *OR* Associateship in Fats and Oils of the Harcourt Butler Technological Institute, Kanpur. (ii) Special training and/or adequate experience in analysis of milk and milk products.

17. ONE LECTURER (ORDINARY SCALE) IN GEOLOGY, DELHI POLYTECHNIC, DELHI. Pay Rs. 375—25—500—30—590—EB—30—650. Age 35 years & below. Qualifications essential (i) M.Sc. degree in Geology or Applied Geology or equivalent. (ii) One year's professional/teaching experience.

18. ONE DEPUTY HEALTH OFFICER (MEDICAL) MUNICIPAL CORPORATION OF DELHI, CATEGORY C, CENTRAL HEALTH SERVICE. Pay Rs. 675—35—850—40—1050—50—1300 plus non-practising allownace @ 25% of pay. Private practice of any kind not allowed. Age 45 years & below. Qualifications essential (i) A medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Act. (ii) A post-graduate qualification such as M.S., F.R.C.S., F.A.C.S., M.D., M.R.C.P., or equivalent. (iii) At least seven years' standing in the profession with at least five years' work in a responsible position connected with the speciality.

19. TWO READERS IN PSYCHIATRY, ALL INDIA INSTITUTE OF MENTAL HEALTH, BANGALORE, CATEGORY D, CENTRAL HEALTH SERVICE. Pay Rs. 570 p.m. in the scale of Rs. 425—25—450—30—600—35—705—EB—35—950 plus non-practising allowance @ 25% of pay subject to a minimum of Rs. 150 p.m. Private practice of any kind not allowed. Age 35 years & below. Qualifications essential (i) A medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in section 13(3) of the Act. (ii) (a) Post-graduate qualification in Psychiatry e.g., M.D. with Psychiatry, or (b) D.P.M. or equivalent. (iii) At least three years' standing in the profession in a responsible position connected with the speciality in case of (ii) (a) and at least five years' standing in the profession with at least three years' work in a responsible position connected with the speciality in case of (ii) (b).

20. ONE CATEGORY E POST OF LECTURER IN PATHOLOGY, CENTRAL INSTITUTE OF ORTHOPAEDICS, SAFDARJANG HOSPITAL, NEW DELHI. Pay Rs. 530 p.m. in the scale of Rs. 325—25—500—30—590—EB—30—800 plus non-practising allowance @ 25% of pay subject to a minimum of Rs. 150 p.m. Private practice of any kind not allowed. Age 30 years & below. Qualifications essential (i) A medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Act. (ii) Post-graduate qualification in Pathology, e.g., M.D. (Path.), M.Sc. (Path.), M.D. (Path. & Bact.), M.Sc. (Path. & Bact.), D.C.P., D.P.B. D.Bact. or equivalent. (iii) At least two years' experience as Demonstrator/Registrar in Pathology in a Medical College/Teaching Hospital.

21. THREE ASSISTANT SURGEONS, GRADE I, MANIPUR RIFLES, GOVERNMENT OF MANIPUR. Pay Rs. 325—25—500—30—590—EB—30—800. Age 30 years & below. Qualifications essential (i) A medical qualification included in the First or Second Schedule or Part II of the Third Schedule to the Indian Medical Council Act, 1956. Holders of qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Act. (ii) About two years' experience as House Surgeon or in private practice.

22. TWO STATISTICIANS ON THE RESEARCH (NON-GOVERNMENT) SIDE OF THE INDIAN COUNCIL OF AGRICULTURAL RESEARCH. Pay Rs. 400—400—450—30—600—35—670—35—950. Age 40 years & below. Relaxable for Government servants and employees on the Research side of the Council. Qualifications essential (i) At least second class Master's or equivalent Honours degree in Statistics or Mathematics of recognised University or equivalent. (ii) About three years' experience of Analysis and interpretation of statistical data relating to field experiments and/or field survey in agriculture incuding experience of planning such experiments (for one post); and Planning, execution and analysis of data relating to large-sc

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ కార్తిక శు॥ నవమి 1964 సం॥ నవంబరు 14 శనివారం శ॥ నవమి ఉ॥ 7-30; శతభిషం వ॥ 2-17; వర్జ్యం రా॥ 8-48 ల 10-26 కు॥

శు॥ దశమి నవంబరు 15 ఆదివారం అ॥ దశమి ఉ॥ 7-35; పూర్వాభాద్ర వ॥ 2-44; వర్జ్యం రా॥ 12-11 ల 1-45 కు॥

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నొరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి పేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ కార్తిక శు॥ నవమి
శనివారం

కేరళ ఆహారస్థితి

కేరళలో ఆహారపరిస్థితి తీవ్రతరం కావడంలో ఆశ్చర్యం లేదు. దేశం అంతా ఏ ఒకటి, రెండు రాష్ట్రాలలోనో మినహాయిస్తే ఇదే పద్ధతిలో వుంది. కేరళ మరీ తరుగురాష్ట్రం గనుక, అక్కడ ఈ పరిస్థితి మరీ తీవ్రరూపం ధరించింది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం ఆహారసమస్య విషయంలో అనుసరిస్తున్న విధానాలు ఎంతవరకు కారణమై నాయోగూడా ఇక్కడ పరిశీలించవలసివుంది. వెంటనే అమలులోకి తీసుకురాలేని విధానాలు ప్రకటించి ప్రచారం చేస్తూ, జాప్యంచేస్తూ వస్తున్నందువల్ల దేశంలోను, ముఖ్యంగా కేరళలోను ఈ అవ్యవస్థ ఏర్పడింది; కనుక ఇందులో ఎవరు ఎవరిని విమర్శించి, నిందించి లాభం లేదు.

ఇప్పుడు కేరళలో బియ్యం పూర్తిగా తరుగై ఈపరిస్థితి ఏర్పడిందంటే అర్థంలేదు. ఒక్క ఆంధ్రప్రదేశ్, మద్రాస్ ల నుంచే కేరళకు కావలసినంత బియ్యం సరఫరా అయివుంది. కాబట్టి ఈ ఆహారపరిస్థితి అక్కడ హెచ్చుధరలు కారణంగాను, సరుకువాడకం కేంద్రాలకు సరిగా సరఫరా కానందువల్లను ఏర్పడినటువంటిదని విషయాలనుబట్టి అర్థంచేసుకోవలసి వస్తున్నది.

ఈపరిస్థితి ఇట్లా వున్నందువల్ల నేహతాత్తుగాతిరిగి ఈఆహార సమస్య కేరళలో తీవ్రరూపం ధరించింది. రాష్ట్రం అంతటా ప్రజలు ఆహార సంబంధమైన అల్లర్లకు దిగారు. త్రివేండ్రం నగరపాలకసంఘం సభ్యులు, పెద్దలుగూడా బైఠాయింపు సమ్మెకు దిగారంటే, పరిస్థితి ఎంత విషమ రూపం ధరించిందో చూచాయగా గ్రహించవచ్చును. ఇటువంటి పరిస్థితి ఆ రాష్ట్రంలో ఏర్పడినప్పుడు, కేంద్రమేమి, ఆంధ్రప్రదేశ్ ఏమి, ఇంకా ఇతర రాష్ట్రాలేమి ఆ రాష్ట్రానికి అండగా నిలిచి కావలసినబియ్యాన్ని సమకూర్చడానికిముందుకురావడం, సరకును సప్లయిచేస్తూ వుండడం ముదావహమైన విషయం. దేశంలో అంగమైన ఒకప్రాంతానికి ఏదో విపత్తుసంభవిస్తే, తక్కిన అంగాలయిన ఇతర రాష్ట్రాలు దాన్ని ఆదుకోడానికి సంసిద్ధం కావడం ఇంత స్పష్టంగా కన్పిస్తూ వుండగా, జయపూర్‌లో శ్రీ సందా అనవసరపు గుణపాఠాలను గురించి, వృథా హెచ్చరికలు చేయడం యోగ్యమేమో తెలియరాకుండావుంది.

కేరళలో ఆహార క్లిష్టస్థితి ఇప్పటిది కాదు. అనాదిగా వుంది. అటువంటి సందర్భంలో ఈ పరిస్థితి ఇంత హఠాత్తుగా తీవ్రరూపం ధరించడానికి కారకులు ఎవరు? ఈ పరిస్థితిని గూర్చి ముందుగా కేంద్రానికి తెలియదా? తెలిసి చేసిన ఏర్పాట్లు ఏమిటి? నిజంగా ఏ మన్నా ఏర్పాట్లే జరిగివుంటే, పరిస్థితి ఇంత హఠాత్తుగా తీవ్రతరం కావలసిన అవసరం ఏమి వచ్చింది? రాష్ట్ర గవర్నరు చెబుతున్న మాటలను బట్టి చూస్తే లక్ష టన్నుల బియ్యం అయినా (ఇందులో 40 వేల టన్నులు బఫర్ నిల్వ) సరఫరా అయితేనే గాని పరిస్థితి కొంతవరకైనా సర్దుబాటు కాదని తేలుతున్నది. ఈ లక్ష టన్నుల బియ్యాన్ని, లేక ఇతరమైన ఆహార పదార్థాలను ముందుగానే ఎందుకు అంచనా వేసుకోలేదు? వేసుకొని ఎందుకు సరఫరా చేయలేదు? ఇటువంటి ప్రశ్నలకు జవాబులు లభించవు. అందుకు కారణం వుంది. కేరళలో వున్న సరుకును గూర్చి గాని, కేరళకు కావలసిన సరుకును గూర్చి గాని సరియైన అంచనాలు వున్నట్లు లేదు. వుంటే ఈ అవ్యవస్థ ఇంత ఘోరంగా ఏర్పడేదు.

కేరళ విషయంలో కేంద్రం ఇప్పటికైనా ఒక్క పద్ధతిని అనుసరించాలి. ఆ రాష్ట్రానికి సంబంధించినంతవరకు ఆహార వ్యవహారంలో సర్వ బాధ్యతలను కేంద్రం వహించాలి. దక్షిణ రాష్ట్రాల మండలిలో ఈ రాష్ట్రాన్ని చేర్చినందువల్ల ఆ రాష్ట్రమే గాక, ఆ దక్షిణ మండలంలోని ఇతర రాష్ట్రాలు కూడా అవస్థపడవలసివస్తున్నది. ఈ అన్ని రాష్ట్రాలకు సరిపోగల సరుకు వుండివున్నా వ్యాపారపు సరళిలో పోటీలవల్ల ధరలు జనం చేతుల్లోని కొనుగోలు శక్తికి మించి పెరగడం జరుగుతున్నది. ఇటీవల కొన్ని యేండ్ల క్రిందట అమెరికాలో కూడా కొన్నికొన్ని రకాల వస్తువుల విషయంలో ఇదే పరిస్థితి ఏర్పడింది. ఇది ఒక రకమైన ఆర్థిక సంక్షోభానికి చిహ్నం. ప్రభుత్వం దీనిని గుర్తించి, ముఖ్యంగా ఆహార ధాన్యాల సరఫరా వ్యవహారంలో సుష్ఠు అయిన ఏర్పాట్లు చేయాలి. తరుగు రాష్ట్రాల బాధ్యతను కేంద్రం వహించాలి. అప్పుడుగాని, ఒక పద్ధతి, ఒక క్రమం, ఒక కార్యక్రమం ప్రకారం పనులు జరగవు.

ఇప్పుడు కేరళలో ఏర్పడిన ఈ పరిస్థితినిబట్టి కేంద్రం కడుతున్న 'బఫర్' నిల్వల పద్ధతి కూడా విఫలమైనట్లే భావించవలసివస్తున్నది; లేదా 'బఫర్' నిల్వలను వినియోగించే పద్ధతిలో తీవ్రమైన దోషాలు వుంటే వున్నాయని అర్థం చేసుకోవలసి వస్తున్నది. ఈ 'బఫర్' నిల్వల వినియోగపు పద్ధతులనుగూర్చి గూడా ఇప్పుడు కేంద్రం తగు ఆలోచనను చేయవలసిన అవసరం ఏర్పడుతున్నట్లు వేరుగా చెప్పవలసిన పనిలేదు.

కేరళలో ఏర్పడిన పరిస్థితిని గూర్చి క్షుణ్ణంగా ఆలోచిస్తే, ఆహారసమస్య విషయంలో కేంద్రంఇటీవలనిర్ణయించుకున్న విధానం ఇందుకు చాలావరకు కారణం అని విదిత మౌతుంది. దేశంలోవున్న యథార్థపరిస్థితులనుబట్టిగాక, ఊహాజన్యాలయిన ఆలోచనలతో ఈ సమస్య పరిష్కరించడానికి ప్రభుత్వం పూనిక వహిస్తున్నందువల్ల, ఆ పూనికను అమలుజరపడంలో జాప్యాన్ని, తాత్సారాన్ని చేస్తున్నందువల్ల దేశంలో ఇప్పుడు ఈ అవ్యవస్థ ఏర్పడింది. ప్రభుత్వం ఈ విషయాన్ని గూర్చికూడా ఆలోచించి తగు నిర్ణయాలు, ఏర్పాట్లు చేసుకోవలసివుంటుంది.

'కేరళకు బియ్యం రవాణా కొనసాగించాలి'

ఆంధ్ర, మద్రాస్ ముఖ్యమంత్రులకు మళ్లీ ప్రధాని 'అవసర సందేశాలు'

అలహాబాద్, నవం 13: కేరళకు బియ్యం రవాణా కొనసాగించవలసిందని కోరుతూ ప్రధానమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి నిన్న మళ్ళీ ఆంధ్ర, మద్రాస్ ముఖ్యమంత్రులకు 'అవసర సందేశాలు' పంపినట్లు తెలిసింది.

అక్కడ పరిస్థితి విషమించినట్లు తెలిసినతోడనే హుటాహుటిగా బియ్యం పంపినందుకు వారిద్దరినీ ప్రధాని ప్రశంసించారని కూడా తెలిసింది.

ప్రధాని ఒక్కరోజు కార్యక్రమంపై నిన్న నిక్కడికి వచ్చారు. అయినా కేరళలో పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొంటూనే వున్నారు. ఆ రాష్ట్రానికి బియ్యం రవాణాకు ఆర్థికపరమైన ప్రాధాన్య మివ్వాలని రైల్వేబోర్డుకు కూడా ఆయన మళ్ళీ వ్రాశారు,

చేరిన సరుకును చకచకా వివిధ ప్రదేశాలకు పంపి ప్రజలకు ఆందజేయవలసిందిగా కేరళ ప్రభుత్వానికి తెలియచేశారు. కావలసినంత బియ్యం తప్పక పంపించుతామని గవర్నరు గిరికి వేరేవ్రాశారు.

విజయవాడనుంచి సుమారు వెయ్యేసిటన్నుల బియ్యంతో నాలుగు స్పెషల్ ట్రయినులు కేరళకు వెడుతున్నవనీ, మద్రాసునుంచి 1800 టన్నుల బియ్యం మొన్న రైలు కెక్కించబడినదనీ రైల్వేబోర్డు చైర్మన్ ప్రధానమంత్రికి వర్తమానం పంపారు.

క్లిష్టపరిస్థితి త్వరలో తొలగుతుంది

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పూల్‌పూర్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార సభలో ఉపన్యసిస్తూ, ఆహార సంబంధమైన ప్రస్తుత క్లిష్టపరిస్థితి కొద్దిరోజుల్లో తొలగిపోతుందనే ఆశ వెల్లడించారు.

మూడు నాలుగు మాసాలనుంచీ దేశంలో ఆహారసమస్య తీవ్రమయింది. ప్రజలకు ఆహారం లభించేయటానికి ప్రభుత్వం అమెరికా మొదలైన దేశాలనుంచి బియ్యం, గోధుమ విస్తారంగా తెప్పించటానికి శాయశక్తులా ప్రయత్నిస్తోంది. ఇట్లా వచ్చేదాకిక మనం మూల్యంగా బంగారం చెల్లించవలసి వుంది. అందుచేత మన బంగారపు నిల్వలు తరిగిపోయాయి. ప్రతి సారీ ప్రభుత్వం ప్రజలకు ఆహారధాన్యాలు అందుబాటు వుంచటానికి సుమారు 40 కోట్ల రూపాయలు 'సబ్సిడీ' ఇవ్వవలసివస్తోంది. కాబట్టి ఇది మనకు పరిష్కారమార్గంకాదు. మనకు కావలసిందంతా మనదేశంలో పండించుకోవటమే మార్గం.

ఇప్పుడు కేరళలో పరిస్థితి చాలాక్లిష్టంగా వుంది. ఇతర ప్రాంతాలనుంచి అక్కడికి బియ్యం హటాహటి పంపిస్తున్నాము. విచిత్రమేమిటంటే బియ్యం తెచ్చిన ఓడలు రేవుల్లో లంగరు వేసుకొని వున్నాయి. వాటిని దింపే వారు సమ్మెచేస్తూ వున్నారు. ప్రజలకు బియ్యం దొరకడంలేదు. ఒక ప్రతికూలవాతావరణం ఈ కార్మికులను ఇందుకు ప్రేరేపించింది. ఇది ఎంత హీనమయినపనో మాడడం, ప్రతికూల పక్షాలు ఒకవైపు రేవు కార్మికులను సమ్మెకు ప్రోత్సహించి, మరొకవైపు ప్రజలను దుకాణాలపై బడిదోచుకొనేందుకు రెచ్చగొడుతున్నాయి. బ్రిటిష్‌వారి హయాములోకూడా ఇటువంటి వైచ్యానికి కాంగ్రెస్ ఒడిగట్టలేదు.

దేశం ఇటువంటి క్లిష్టపరిస్థితిని ఎదుర్కొన్నప్పుడు అహోరాత్రాలు పనిచేసి దాన్ని తొలగించుకోవటం ప్రతివారి విధిగానీ, సమ్మెలు చేయటంకాదు. ప్రతికూల పక్షాలు ఏమిచేసినా దేశం ఈ కష్టం గడిచి గట్టెక్కుతుంది. కొద్దిరోజులలోనే పరిస్థితి తేలికపడుతుంది.

ప్రతిమనిషికీ బట్ట, వంచదార, నవనవ్వతి, ఉప్పు కిర్సనాయిలు నిర్ణీతధరలకు అందేటట్లు చేయాలని నా అభిలాష. ఈ వస్తువులకు ధరలు నిర్ణయించితే బియ్యం, గోధుమ ధరలు వాటంతటవే తగ్గిపోతాయి.

నేను నిన్ననే దక్షిణాదినుంచి ఢిల్లీ తిరిగి వచ్చాను. అక్కడ ఖరీఫ్‌పంట బాగా పండింది. పదిలక్షల టన్నులు అధికంగా పండిందంటున్నారు. [ఆంధ్రప్రదేశ్ రైతులు గతపదేండ్లలో ఎంతో అభివృద్ధి సాధించారు. తమ రాష్ట్రానికి ఆహారం విషయంలో స్వయంపోషకంగా చేసుకోవటమేగాక, పొరుగునవున్న మద్రాస్ కేరళలకుకూడా బియ్యం ఎగుమతిచేస్తున్నారు.

రైతుకు తగు ప్రతిఫలం వుండేటట్లుగా, వాడకం దారుకు సబబైనధరకు బియ్యం దొరికేటట్లుగా ధరలు నిర్ణయించాము. ఆ ధరలకుమించి అమ్మేవారిపై తీవ్రచర్య తీసుకొంటాము. అక్రమనిల్వలు, అధిక లాభాలకు వ్యతిరేకంగా ఇటీవలే ఒక ఆర్డినెన్సు చేశాము. దానిని నిర్మొహమాటంగా అమలు జరపాలని ఉద్యోగుల్ని కోరుతున్నాను.' అని శ్రీ లాల్‌బహదూర్ అన్నారు.

తర్వాత ఆయన తమ లండన్ ప్రయాణం గురించి చెబుతూ, ప్రపంచ వ్యవహారాలను తమతో చర్చించేందుకుగాను బ్రిటన్ కొత్త ప్రధాని తమను ఆహ్వానించారనీ, డిసెంబరు 2 రాత్రి బయలుదేరి లండన్ వెళుతున్నాననీ అన్నారు. చైనా అణుబాంబుగురించికూడా బ్రిటన్ ప్రధానితో చర్చిస్తామన్నారు. ఆ విషయమై మనం బీభత్సంచెందరనీ, సంవత్సరాలు తరబడి అనుసరించుతూ ఇతరులకు బోధిస్తూవచ్చిన శాంతి ఆశయాలను ఇప్పుడు మనదేశం విడనాడి ఆటంబాంబు తయారు చేయడం తగదనీ ఆయనన్నారు.

ఈ నియోజకస్థానంలో కాంగ్రెస్ అభ్యర్థికి అందరూ వోటు చేయాలనీ, అది ప్రభుత్వాన్ని బలపరిచినట్లు కాగలదనీ శ్రీ లాల్ బహదూర్ అన్నారు.

అంతకుముందు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ప్రసంగిస్తూ దేశంలో ఇప్పుడు పేదరికం, నిరక్షరాస్యత, అకలిపై పిద్దపోరాటం జరుగుతోందనీ, ఆ పోరాటంలో పాల్గొనేందుకే తాము ఈ ఎన్నికకు నిలబడినారనీ చెప్పారు.

వామపక్ష కమ్యూనిస్టుల పికెటింగు ఉద్యమం

కేరళ వామపక్ష కమ్యూనిస్టులు 16-వ తేదీనుంచీ ప్రభుత్వ కార్యాలయాలముందు పికెటింగు చేయటానికి నిశ్చయించారు. ప్రతి వ్యక్తికీ రోజుకు 12 ఔన్సుల బియ్యం, 4 ఔన్సుల గోధుమ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరేందుకు ఈ పికెటింగును ఉద్దేశించారు.

కేరళకు 8 వేల బస్తాలధాన్యం

ప్రత్యేకరైళ్లో నిజామాబాద్ నుండి రవాణా

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 13: బియ్యం కొరతవలన కేరళలో తీవ్రపరిస్థితి ఏర్పడినందున నిజామాబాద్‌నుండి ఫాల్‌ఘట్‌కు నిన్న సాయంత్రము 8 వేల బస్తాధాన్యముతో ఒక ప్రత్యేకరైలు బయలుదేరింది.

నిజామాబాద్‌నుండి తక్షణం 5 వేల టన్నుల ధాన్యము రవాణా అవుతుంది.

జిల్లాకలెక్టరు శ్రీ జయకర్ పి. జాన్సన్ బియ్యం సర్దుకప్రతినిధులను కలుసుకొని కేరళకు బియ్యం సరఫరాచేయవలసిన అవసరాన్ని తెలియజేశారు. నిజామాబాద్ రైస్ సిండికేట్‌ను కూడా కలుసుకున్నారు. నిజామాబాద్ మార్కెటుకు రోజుకు 10 వేల బస్తాల ధాన్యమువస్తుందని అంచనా.

మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

శ్రీ చంద్రారెడ్డిని నియమించే సూచన

హైదరాబాద్, నవంబరు 12: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డిని శ్రీ రామచంద్ర అయ్యర్‌స్థానే మద్రాసుహైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించనున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. శ్రీ రామచంద్ర అయ్యర్ మద్రాస్ హైకోర్టు ప్రధానన్యాయమూర్తి పదవికి రాజీనామాఇచ్చిన వంగతి తెలిసిందే.

శ్రీ చంద్రారెడ్డి మద్రాస్‌కు మారినప్పుడు న్యా॥ పి. సత్యనారాయణరాజు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వుంటారు.



నవంబరు 14: నెహ్రూ జయంతి: మనుమలతో కూతురు ఇందిరతో వాహ్యాళిచేస్తున్నప్పటి చిత్రం.

"బాలదీవనే బ్రహ్మదీవన"

—బాలలతో నెహ్రూ ముచ్చట్లు

బాలలంటే నెహ్రూకు అమితమైన ప్రేమ. ఆయన హృదిలో వారికి విశిష్టమైన స్థానం వుంది. బాలల యోగక్షేమాలపట్ల, పురోభివృద్ధిపట్ల ఆయన ఎంతో శ్రద్ధవహించేవారు. బాలలు జాసెత్తు, వారిని మనం తీర్చిదిద్దే తీరుపైనే జాతి భవిష్యత్తు ఆధారపడివుంది." అన్నారు ఒకసారి ఆయన.

గురుతరమైన ప్రభుత్వ బాధ్యతలతో విసిగి వేసారినప్పుడూ, చికాకు కలిగినప్పుడూ,బాలలతో ముచ్చట్లాడి మనస్థిమితాన్నీ, మనోల్లాసాన్నీ పొందేవారు, ఉత్తేజితులయ్యేవారు. నిజానికి, జవహర్‌లాల్ నెహ్రూలోనే బాలల అంశలుం దేవి. ఆయన కోరికప్రకారం చాలా సంవత్సరాలుగా ఆయన జన్మదినం అంటే నవంబరు 14 వ తేదీ బాలల దినోత్సవంగా జరుపబడుతోంది. అనాడు ఆయన పిల్లలతోనే ఆడుతూ పాడుతూ వరదాగా గడిపేవారు. అట్టి సందర్భాలలోతనకు కలిగే ఆనందానుభూతిని ఒకసారి ఆయన యిలా వర్ణించారు:

"బాలలను కలుసుకోవడం, వారితో కబుర్లు చెప్పుకోవడం, ఆటలాడుకోవడం అంటే నాకెంతో సరదా, నాశైశవాన్ని ఎప్పుడో దాటిపోయింది. ఇప్పుడు కేవలం వయోవృద్ధుణ్ణన్న సంగతే మరిచిపోతూవుంటాను. కాని, తీరిగ్గా కూర్చుని మీకీ సంగతులు వ్రాయా వుంటే, నేను వృద్ధుణ్ణనే విషయం జ్ఞప్తికినస్తుంది...మీరే కనుక నాతోవుంటే, మన సుందర ప్రపంచాన్ని గురించీ, ఫలపుష్పాలూ, చెట్లూ చేమలగురించీ, పక్షులను గురించీ, జంతువులనుగురించీ, నక్షత్రాలమగురించీ, పర్వతాలమగురించీ—ఒకటేమిటీ, ప్రపంచంతో చిత్రవిచిత్రాలన్నింటిని గురించీ మాట్లాడాలని వుంటుంది. సౌందర్యమూర్తి ప్రకృతి. వయోవృద్ధులమైన మేమూ యీ సౌందర్యాన్ని చూడలేము. ఆఫీసుపనిలోనే నిమగ్నమై పోతూ, ఏదో మహాకార్యాన్ని చేసేస్తున్నామనుకుంటూ, ప్రకృతి శోభనుగురించి తలంచనైనా తలంచం."

లక్షలాదిబాలలు సరియైనతిండీ, గుడ్డా లేక దీనంగా జీవిస్తున్నారన్న ఆలోచన ఆయన హృదయాన్ని కలిచివేసేది. అందుకే. బాలల యోగక్షేమాలను మెరుగుపరిచే కార్యాలకు అత్యధికప్రాధాన్యమిచ్చేవారు. దీనికిగల ప్రాముఖ్యాన్ని ఉగ్గడిస్తూ ఆయన ఇలా వ్రాశారు:

"బాలలపట్ల చేసంతశ్రద్ధ వహించడానికి కారణం బాలలంటే నాకిష్టమనేకాదు. నేటి మన బాలలే రేపటి భారతపౌరులు. వారి భౌతిక, మనోవికాసాల సాధనకు తగినంతగా శ్రద్ధవహించబడడంలేదన్న భావన నాకెంతో వివారాన్ని కలిగిస్తోంది. అది వారి తల్లిదండ్రులు తప్పుకాదు. అందుకు పరిస్థితులే కారణమంటాను. దేశంలోని బాలలందరూ సక్రమపద్ధతులలో పెరిగి, విద్యాబుద్ధులు పొందేటట్లు చూడవలసిన బాధ్యత మన అందరిదీను."

రాజధానిలో ఆయన ఏటేటా పాల్గొనే ఉత్సవాలలో 'శంకర్స్‌వీక్లీ' పత్రిక నిర్వహించే బాలల చిత్రరచన పోటీ ఒకటి. అన్నోరువెన్నో ఎరుగని బాలబాలికల కలలనుంచి, వారి భావనా ప్రపంచపు ప్రతిబింబంగా వెల్వడినలేఖాచిత్రాలూ, వర్ణచిత్రాలూ నెహ్రూను ముగ్ధుణ్ణిచేసేవి. వాటినిచూసి అనిర్వచనీయమైన ఆనందాన్ను భూతిని పొందేవారు ఆయన. తన ఆనందానుభూతిని ఆయన యిలా వర్ణించారు."

"ఈ చిత్రాలను చూస్తూవుంటే, వివిధ దేశాల బాలబాలికలు నా స్మృతిపథంలో మెదులుతున్నారు. బాహ్యంగా వారంతా భిన్న రీతులవారు, భిన్నరుచులవారూను. భిన్న భిన్న భాషలు మాట్లాడుతారు. వస్త్రధారణలో కూడా వైవిధ్యమే. అయితేనేం, అంతరంగికంగా వారు సారూప్యులే. వాళ్లందరినీ ఒక చోట గుమిగూర్చితే, ఒక లిటిల్ బిడ్డలవలెనే ఆడుకుంటారు, పాడుకుంటారు, గిల్లికజ్జాలు పెట్టుకుంటారు. వారి కజ్జాలుకూడా ఒకరకం ఆటే. తమ విభిన్నత్వాన్నిగురించి వారికి తెలియనేతెలియదు. తాము ఉన్నతకులం వారమనీ కేదూహీనకులం వారమనీ,తెల్లవారమనీ నల్లవారమనీ, సంపన్నులమనీ, లేదా నిరుపేదలమనీ వారు భావించనే భావించరు. తలిదండ్రులు కంటే వారే ఎంతో మెరుగు. వారు పెద్దవుతున్నకొద్దీ వారి సహజగుణమైన విశాల దృక్పథం, సంకుచిత మాలిన్యాలెరుగని వారి మేధ పెద్దల బోధనలవల్ల ప్రవర్తనలవల్ల అణగారిపోతోంది. బడిలో వారు ఎంతో నేర్చుకుంటారు; ఉపయోగకరమైన సంగతులే తెలుసుకుంటారు. అందులో సందేహం లేదు. కాని, వయస్సు వస్తున్నకొద్దీ మానవత, దయ—యివే జీవితానికి వెన్నెముకకావాలన్న మూల సత్యాన్నీ, తమ జీవితాన్నీ, తోటివారల జీవితాన్నీ సంపన్నంచేయడానికి పాటుపడడం తమ ధర్మమనీ వారు విస్మరిస్తారు.

ఈ యేటి బాలల దినోత్సవంలో బాలలకు చాచా నెహ్రూ దర్శనభాగ్యం కలగదు. కాని వారి హృదయాలపై నెహ్రూ వేసిన చెరగని ముద్ర, ఆయన స్మృతులు దివ్యజ్యోతిలా బాలలకు సర్వదా మార్గదర్శకం అవుతాయి.

దినఫలం

14-11-1964 శనివారం
[శక సం॥ 1886 కార్తికమాసం 23]

మేషం:
(అశ్వి, భర, కృ 1 పా)
వృత్తి వ్యాపారాల్లో కొంచెం శ్రమ కలిగినా తగిన ప్రయోజనం ఉంటుంది. స్థిరాస్తి వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ప్రయాణాలవల్ల అంతగా ప్రయోజనం ఉండదు. బంధుమిత్రులను కల్పుకొంటారు. అశ్వినీనక్షత్ర జాతకులు సాయంత్రం చాలా జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం:
(కృ 2,3,4 పా, రోహి, మృ 1, 2 పా)
ఆర్థిక వ్యవహారాలు యిదివరకటికంటే బాగా ఉన్నా రావలసిన డబ్బుమీద ఆధారపడి భారీ వ్యవహారాలకు పూనుకోవడం మంచిది కాదు. కొద్దు వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు రావడానికి అవకాశం ఉంది. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. కృత్తికా నక్షత్ర జాతకులకు సాయంత్రం బాగాఉండదు.

మిథునం:
(మృ 3,4పా, ఆర్ద్ర, పున 1,2,3 పా)
స్వంతంగా చేసే వ్యాపారాలకంటే భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో కృషి చేసే వారికి తమ కృషిలో అభివృద్ధి ఉంటుంది. కుటుంబసంతోషం లభిస్తుంది. పునర్వసూ నక్షత్ర జాతకులకు మాత్రం అంత బాగా ఉండదు.

కర్కాటకం:
(పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష)
వ్యాపారంలో ఆకస్మికంగా కార్యభారం పెంగడంవలన మీ కార్యక్రమాల్లో మార్పులు వస్తాయి. బంధువులతో మాట పట్టింపులు రావచ్చును. సాహసముతోకూడిన వ్యవహారాల్లో నష్టం కలిగేసూచనలు ఉన్నాయి. ఆరోగ్యంకూడా అంత బాగాఉండదు. ఆశ్లేష నక్షత్ర జాతకులకు సాయంత్రం కొంచెం బాగా ఉండవచ్చును.

సింహం:
(మఘ, పుబ్బ, ఉత్తర 1 పా)
ఈదినం వృత్తివ్యాపారాలు మామూలుగా జరిగిపోతాయి. ఏ వ్యవహారంలోను విశేషమైన అనుకూలతను ఆశించడానికి సమయం కాదు. సాంఘిక కార్యక్రమాలు విరాటంకంగా నెరవేరతాయి. మిత్రులను కల్పుకుంటారు. మఘానక్షత్ర జాతకులు సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కన్య:
(ఉత్తర 2, 3, 4 పా, హస్త,చిత్త 1, 2పా)
మీరు యింతజాగ్రత్తగా ఉన్నా కొన్ని అవసరమైన వ్యవహారాల్లో చిక్కుకొనడం వల్ల వ్యాపారంలో ముఖ్యమైన విషయాలపై దృష్టిని కేంద్రీకరించలేని పరిస్థితి యేర్పడుతుంది. కుటుంబవ్యవహారాల్లో భేదాభిప్రాయాలు రావచ్చును. చిత్తానక్షత్రజాతకులకు సాయంత్రం బాగా ఉండదు.

తుల:
(చిత్త 3,4పా, స్వాతి, విశా 1,2,3 పా)
వృత్తివ్యాపారాల్లో అర్థికంగా సామాన్యంగా ఉన్నా గౌరవంమాత్రం బాగా ఉంటుంది. రాజకీయ వ్యవహారాల్లో మీ ఆలోచనలు ఫలించడానికి తగిన అవకాశం లభిస్తుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి, విశాఖానక్షత్రజాతకులకు మాత్రం సాయంత్రం అంత బాగా ఉండకపోవచ్చును.

వృశ్చికం:
(విశా 4 పా, అనూ, జ్యే)
మీరుచాలా కాలంనుంచి వృత్తిలోచేస్తున్న ప్రయత్నాలు యీదినం ఫలింపవచ్చును. బంధువుల వ్యవహారాల్లో వ్యయప్రయాసలకు గురికాగలరు ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. అలంకార వస్తువులు కొంటారు. జ్యేష్ఠానక్షత్ర జాతకులకు ఉదయం బాగా ఉండదు.

ధనుస్సు:
(మూల, పూషా, ఉషా 1 పా)
ఉద్యోగంలో మీరు ఎంతమంచిగా ప్రవర్తించినా అది యితరులకు చెడ్డగానే కన్పించవచ్చును. నూతనవ్యాపారాలు వాయిదావేయడం మంచిది. కుటుంబ కార్యక్రమాలు ఒడుదుడుకులులేకుండా సాగిపోతాయి. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. మూలానక్షత్ర జాతకులు సాయంత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మకరం:
(ఉషా 2, 3, 4 పా, శ్రవ, ధని 1, 2 పా)
ప్రస్తుతం చేస్తున్న వ్యాపారాలు అనుకూలంగానేఉన్నా యిదివరకు జరిపిన వ్యవహారాల్లో చికాకులు వచ్చేటట్లు కన్పిస్తాయి, అర్థిక వ్యవహారాల్లో అభివృద్ధి వుంటుంది. కుటుంబసంతోషం లభిస్తుంది. పుణ్యకార్యాలు చేస్తారు. శ్రవణనక్షత్ర జాతకులకు సాయంత్రం మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

కుంభం:
(ధని 3,4,పా, శత, పూభా 1, 2, 3, పా)
వృత్తిలో నూతనావకాశాలు లభించడానికి అవకాశంఉంది. స్థిరాస్తి వ్యవహారాల్లో అకస్మికంగా చికాకులు రావచ్చును. సాంఘిక కార్యక్రమాల్లో మార్పులుజరుగుతాయి. బంధుల వ్యవహారాల్లో శ్రమమీద విజయాన్ని సాధించగలరు. పూర్వాభాద్రానక్షత్ర జాతకులకు సాయంత్రం బాగాఉండదు.

మీనం:
(పూ భా 4 పా, ఉ భా, రేవ)
ఈ దినంకూడా అంతబాగా ఉంటుందని ఆశించడానికి అవకాశంలేదు. వృత్తి వ్యాపారాల్లో యథాతథస్థితిని కాపాడుకొనడానికి శ్రమపడవలసివస్తుంది. అధికవ్యయం జరగడంవలన అర్థికంగా ఒడుదుడుకులు రావచ్చును. సజ్జనసాంగత్యం లభిస్తుంది. రేవతీనక్షత్ర జాతకులకు ఉదయం బాగా ఉండదు.

—మహేష్]

లేఖలు

ఆహారధాన్యముల కొఱత

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు తిండిగింజల కరువు చూస్తూంటే విలువైన ప్రాణాలు పోయేటట్లు యున్నది. ఈ కరువు ఎందుకు ఏర్పడినది. దీనికి ఎవరు బాధ్యులు అని విచారించవారే కనిపించడంలేదు. పత్రికలలో రోజు తిండిగింజలకు కటకట అనిన వార్తలు చూస్తున్నాము. యదార్థంలో ప్రతి పట్టణంలోను ప్రతి పల్లెలోను తిండిగింజల కరువు కళ్లారా చూస్తున్నాము. ప్రభుత్వము వారు ఏదో ఆపసి పరిస్థితి కుదుటపడుతుందని అనడమేగాని ఎప్పుడు కుదుటపడుతుంది, ఏలా కుదుటపడుతుందనేది చెప్పేవారు లేరు. ప్రతి సంవత్సరం పంటలు బాగా పండుతున్నాయి. కాని ధాన్యములను దైవ పెట్టక మనుష్యులు సృష్టించిన కరువు ఇది అని ప్రతి ఒకరికి తెలిసిన సత్యం. గింజలు బయటికి రాబట్టి కరువు లేకుండ చేయగల పరిస్థితి చూడవలయును. ఇప్పుడు తిండిగింజం ధర దినదినమునకు పెరుగుతున్నది గాని తగ్గడం లేదు. అందువలన ఇంకా నిల్వచేస్తే ఎక్కువ ధర వస్తుందని గింజలు బైటపెట్టడం లేదు. ప్రభుత్వంవారు చూస్తూ వూరుకుండిన ప్రజలు ప్రాణాలు కోల్పోయే స్థితిలో యున్నారు. ప్రజలు అకలివావుంకు గురి అయిన తర్వాత ప్రభుత్వం ఎవరిని ఉద్ధరిస్తుంది? లక్షణం కరువు రూపు మాపవలయునంటే కీలకం ప్రభుత్వం చేతిలో యున్నది. ఏమి చెయలేకుండిన ఈ ప్రజానాయకులు రాబోవు ఎన్నికలలో ప్రజలముందుకు రారేరు. ప్రజలు ఈ పరిస్థితి మరచిపోతుందు వనిగిపోతున్నారు. కావున ప్రభుత్వంవారు మనుష్యులు ఏర్పడచే

ఆంధ్రప్రదేశ్‌పై ఆరోపణలు

—ముఖ్యమంత్రి ఖండన

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి] హైదరాబాదు, నవంబరు 12 :

తెలుగు రాష్ట్రాలకు ఆహార ధాన్యాలు సరఫరా చేయడంలో ఆంధ్రప్రదేశ్ కొంతవరకు అలసత్వ వైఖరిని ప్రదర్శిస్తున్నదని కొన్ని దక్షిణాది రాష్ట్రాల నాయకులు చేస్తున్న విమర్శను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ఖండించారు.

నేటి మధ్యాహ్నం తమ నివాసభవనము ఫెయిర్‌లాన్స్‌లో ఆంధ్రపత్రిక విలేఖరితో మాట్లాడుతూ శ్రీ బ్రహ్మానందరెడ్డి, దేశంలో, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో ఆహార సమస్య క్లిష్ట దశకు చేరుకున్నప్పుడు ఆంధ్రప్రదేశ్ ఔదార్యముగా వ్యవహరించి ఎల్లాంటి జాగులేకుండా బియ్యాన్ని పంపించిందని ఆయన అన్నారు. ఇక్కడ ఆహార పరిస్థితి కొంచెముగా వున్నా కూడా తాము కేంద్రము కోర్కెను, తరుగురాష్ట్రాల ప్రజల ఇబ్బందులను గమనించి తగినంత మొత్తము ఆహారధాన్యాలను సరఫరాచేయడం జరిగిందని ఆయన వివరించారు. కేరళ రాష్ట్రంలో ఆహార సంక్షోభ వార్త తెలిసినవెంటనే ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి కోర్కెను అనుసరించి తక్షణము వెయ్యి టన్నుల బియ్యాన్ని అక్కడకు పంపడము జరిగిందనికూడా ముఖ్యమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి నేటి మధ్యాహ్నం రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ కె. యస్. అనంతరామన్‌తోను, రినిన్యూబోర్డు సభ్యులతోను రాష్ట్రమునుండి గత వారంరోజులుగా వెళ్లిన బియ్యం ఎగుమతుల పరిస్థితిని సమీక్షించారు. ఈ విషయమై తాము రేపు మధ్యాహ్నము ఒక ప్రకటన చేస్తామని అందులో గత వారంరోజుల్లోను ముఖ్యంగా గత పక్షమురోజులు గాను ఆంధ్రప్రదేశ్ ఇతరరాష్ట్రాలను ఎంత ఆహారపదార్థాలు పంపించిందో లెక్కలతోసహా తెలియజేయగలనని అన్నారు. దేశప్రజలను ఆదుకొనడానికి తరుగురాష్ట్రాలకు ఆహారపదార్థాలను అందజేయడానికి ఆంధ్రప్రదేశ్ ఎన్నడూ వెనుకాడదనీ, ఆంధ్రుల ఔదార్యము, దేశభక్తి యావత్తు దేశానికి తెలిసించేవని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు.

ఎ ఐ సి సి విశేషాలు

మూలవిరాట్ మొరార్జీ

గుంటూరులోజరిగిన అఖిలభారతకాంగ్రెసు సమావేశము మూడురోజులు కూర్చున్నచోట మండే కదలకుండా మౌనమే భూషణముగా వ్యవహరించిన వ్యక్తి ఒకరు వున్నారు. వారెవరో కాదు. మాజీ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి.

ఆరుకు ప్రధానిశాస్త్రి, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజులు సహితము ఎవరితోనో మాట్లాడటానికి తమ స్థానాల నుండి అటు ఇటూ జరిగారేగాని మొరార్జీ మాత్రము మొత్తము మూడురోజులు తన స్థానమునుండి కదలలేదు, మాట్లకు కూడా ఒక్క ముక్క మాట్లాడలేదు. వేదికపై ఎడమవైపున చివర అంచున కూర్చున్న శ్రీ మొరార్జీ మూడు రోజులు మూలవిరాట్టుగానే వున్నారు. ఈ ఉదంతమువట్ల ప్రతినిధులు ప్రేక్షకులు గూడా విస్మయంచెందారు.

* * *

నూలు-ఊలు

మరొక విశేషము. అయితే ఇది మహిళలకు సంబంధించిన విషయం. వృద్ధకాంగ్రెసు మహిళ శ్రీమతి మణిబెన్‌పటేల్ వేదికపై ఒకమూల కూర్చొని రాట్నము వడుకుతూ వుంటే యువమహిళ శ్రీమతి ముకుల్‌ముఖర్జీ (ఏ. ఐ. సి. సి. మహిళాశాఖ అధిపతి) ఊలు బనీను అల్లుతూ మరోమూల కూర్చున్న శ్రీమతి ఇందిరా గాంధీగాక వేదికపై ఆసీనులైన మహిళలు ఈ ఇరువురే.

* * *

రథసారథి రాజగోపాలన్

మొత్తము మూడు రోజుల సమావేశములోను సర్వాంతర్యామిగా వుండి కాంగ్రెసు రథ చోదకునిగా వ్యవహరించిన ఒకే ఒకవ్యక్తి ప్రధాన కార్యదర్శి స్వర్గీయ శ్రీరాజగోపాలన్. ఆటు కార్యవర్గ సభ్యులతోను ఇటు ప్రతినిధులతోను, మరోకవైపున విలేఖరులతోను, ఇంకొకవైపున వివిధరాష్ట్రాల కాంగ్రెసు వాదులతోను అహర్నిశము సమావేశ మవుతూ, నవ్వుతూ ప్రేలుతూవుంటే శ్రీ రాజగోపాలన్ పాత్రమొత్తము ఎ.ఐ.సి.సి. సమావేశములోనే తలమానికముగా ఉందంటే అతిశయోక్తి కాదు. ఈయన ఆకస్మికమరణం అందరినీ దుఃఖసముద్రములో ముంచింది. కార్యనిర్వహణలోను శక్తిసామర్థ్యాలలోను అయనకు అయనే సాటి, రాజగోపాలన్ మరణంతో శ్రీ కామరాజు కుడిచెయ్యి విరికినట్లు వున్నదంటే అతిశయోక్తి గాబోదు ?

రైల్వేల ఆదాయం

3 రోజుల్లో 63698 టిక్కెట్ల అమ్మకం

విజయవాడ, నవంబరు 12: గుంటూరులో అఖిలభారత కాంగ్రెసు సంఘం సమావేశాలు జరిగిన మూడురోజుల్లోను గుంటూరునుంచి దేశంలోని వివిధ రైలు స్టేషనులకు 63698 టిక్కట్లు జారీ చేయబడినట్లు దక్షిణ రైల్వే డివిజనల్ కార్యాలయం వారు నేడు ప్రకటించారు.

రైల్వే అధికారులు గుంటూరు రైలు స్టేషనువద్ద ఎ. ఐ. సి. సి పందిరి వద్ద కూడా ప్రత్యేకమైన ఏర్పాట్లుచేశారు, ఎంక్వయిరీ, బుకింగ్, రిజర్వేషన్ మొదలయిన పనులు రాత్రింబగళ్లు కొనసాగాయి.

మూడురోజుల్లోను టిక్కెట్ల అమ్మకం వల్ల రైల్వేలకు రు 68416 లు ఆదాయం వచ్చింది.

ఆహారధాన్యాల కార్పొరేషన్ బిల్లు

విరమణకు విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, నవంబర్ 13: దేశీయస్థాయిలో ఆహారధాన్యాల కార్పొరేషన్ ఏర్పాటు నుద్దేశించిన బిల్లును వదులుకోవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరుతూ, దక్షిణాది వాణిజ్య మండలుల అధ్యక్షులు, సభ్యుల సమావేశం తీర్మానించింది.

ఈ విషయమై కేంద్ర మంత్రులను, పార్లమెంటు సభ్యులను, ప్రజానాయకులను కలుసుకునే నిమిత్తం ఒక ప్రతినిధివర్గాన్ని పంపేందుకు పై సమావేశం నిశ్చయించింది.

ఆహారోత్పత్తి, ధాన్యాల సేకరణ, పంపిణీ సమస్యల విషయంలో ప్రభుత్వానికి సలహా చేయడానికి దక్షిణమండల సలహా మండలిని ఏర్పాటు చేయవలసిందిగా ఈ సమావేశము ప్రభుత్వానికి సూచించింది.

ఈ సమావేశంలో రాష్ట్రపతి అర్థించినట్లు విచారిస్తూ, తన్నుతు విధానాలవల్ల ఆహార క్లిష్టత ఏర్పడిందన్నారు.



సోవియట్ యూనియన్ సుప్రీమ్ సోవియట్ అధ్యక్షవర్గం ఉపాధ్యక్షుడు శ్రీ నికొలాయ్ జి. ఇగ్నటోవ్, ఈ 7 వ తేదీన న్యూఢిల్లీలో రాష్ట్రపతి డా. ఎస్. రాధాకృష్ణన్‌ను కలుసుకున్నప్పటి చిత్రం.

ఆంధ్రప్రదేశ్ నాల్గవ ప్రణాళికముసాయిదా

పరిశీలనకు శాసనసభకు అవకాశం: ముఖ్యమంత్రి ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, నవం 12: రు 708 కోట్ల పెట్టుబడిని ఉద్దేశిస్తున్న రాష్ట్ర నాల్గవ పంచవర్ష ప్రణాళికపై నవంబరు 25 నుండి ప్రారంభమయ్యే ఆంధ్రప్రదేశ్ శాసనసభ శీతకాలం సమావేశములో చర్చకు అవకాశము ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు "ఆంధ్రపత్రిక ప్రతినిధి"తో చెప్పారు.

ఖరారు చేసేముందు వాల్గల ప్రణాళికపై శాసనసభలోని వివిధవర్గాల అభిప్రాయాలు తెలుసుకోవడము వాంఛనీయమని తాము భావించినట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

నాల్గవ ప్రణాళికను నికరము చేయడంలో సభలో వివిధవర్గాల అభిప్రాయాలను సాధ్యమైనంతవరకు మన్నించాలని ప్రభుత్వము యత్నిస్తున్నది. ప్రణాళిక జనము అంతకు సంబంధించింది. ప్రజలు, పార్టీలు అందరి సహకారముతో అమలు జరుగవలసింది.

ప్లానింగ్‌శాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి ప్రణాళిక ముసాయిదాకు శాసనసభముందు వుంచగలరని తెలుస్తోంది. దానిమీద సభ్యులు, పార్టీలవాయకులు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించే అవకాశము వుంటుంది.

"నాల్గవప్రణాళిక ప్రధాన అంశాలను, మొత్తము దేశముద్రష్ట్యా గల పరిమితిని శాసనసభవారికి వివరము చేయదలచినట్లు" ముఖ్యమంత్రి తెలియజేశారు.

శీతాకాలం సమావేశములో శాసన కార్యక్రమం చాలా తక్కువగా వుండగలదని తెలుస్తోంది. ఈ సమావేశములో ఎక్కువకాలము శాస్త్రీయసరాహిత్య తీర్మానము, ఆహారపరిస్థితి, పరదేశీభక్షణము లాంటివానిపై చర్చకు వినియోగము కానున్నది.

ఈ సమస్య లన్నింటిలో ప్రతిపక్షమువారి ఆక్షేపణలను ఎదుర్కొనుటకు ముఖ్యమంత్రి, రాష్ట్రప్రభుత్వము తయారు అవుతున్నాయి.

ముఖ్యమంత్రి కార్యక్రమం

22 న బందరులో 'కెనెడీవీధి'కి నామకరణం

హైదరాబాద్, నవంబర్ 12 : మచిలీపట్నంలో ఈనెల 22 వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఒక వీధికి 'కెనెడీవీధి' అని నామకరణముచేస్తారు.

నవంబరు 22 న స్వర్గీయ కెనెడీప్రథమ మృతవార్షికోత్సవము. ఆ సందర్భములో పట్టణములోని ఒక వీధికి కెనెడీపేరు పెట్టాలని స్థానిక పురపాలకసంఘంవారు నిర్ణయించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎల్లుండి 14 వ తేదీన విమానములో బొంబాయి వెడుతున్నారు. అక్కడ 15 ఉదయం ఆంధ్ర విద్యాసంఘం వారు నిర్మించిన తెలుగు బాలబాలికల ఉన్నత పాఠశాలకు ప్రారంభోత్సవము చేస్తారు. ఆదేరాత్రి వారు ఢిల్లీ వెడతారు. ఢిల్లీలో 16, 17, 18 తేదీలలో జరుగనున్న ముఖ్యమంత్రుల సమావేశానికి హాజరవుతారు. అక్కడనుండి కలకత్తావెళ్ళి వివిధసమస్యలపై ఆరాష్ట్ర ముఖ్యమంత్రితో సమాలోచనలు గావిస్తారు. నవంబరు 20 న శ్రీకాకుళంలో పర్యటిస్తారు. అక్కడనుండి నవంబరు 22న మచిలీపట్నం వెడతారు. రాజధానికి 23 వ తేదీన తిరిగి వస్తారు.

కిరుబురు ప్రాజెక్టు ప్రారంభోత్సవం

కిరిబురు, నవంబరు 12 : కిరుబురు ఇనుపఖనిజం ప్రాజెక్టుకు ఉపరాష్ట్రపతి డా॥ జకీర్ హుస్సేన్ నేడు అధికారికంగా ప్రారంభోత్సవం చేశారు. దేశంయొక్క ఎగుమతి వ్యాపారం అభివృద్ధికి ఇది ఉద్దేశించబడింది.

ఈ ప్రాజెక్టు అవతరణకు కారకులైన జాతీయ ఖనిజ వ్యాపారసంస్థను, ఇంకా ఇతరులను అనుగూడా అభినందిస్తూ రాష్ట్రపతి డా.రాధాకృష్ణన్ ఒక సందేశాన్ని పంపించారు.

ఎక్కడో మారుమూలనున్నప్రాంతంలో ఇంతటి బ్రహ్మాండమైన ప్రాజెక్టును అమలు పరచడం అన్నది అత్యంత మహత్తరమైన కార్యమని, దీనిని సాధించినవారు నిజంగా ఎంతో గర్వపడవచ్చునని రాష్ట్రపతి తమ యీ సందేశంలో పేర్కొన్నారు.

"జపానుకు ఇనుపఖనిజం ఎగుమతికిగాను ఇది ఉద్దేశించబడినందున, ఈ రెండుదేశాల మధ్య అనుబంధాల పెరుగుదలకు ఇది ఇంకెంతో అన్నారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య

హైదరాబాద్, నవంబరు 12 : శాసనసభపక్ష అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నవంబరు 13 వ హైదరాబాదీనుంచి ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి 14 వ తా దేవల్లిగూడెం వెడతారు. ఉదయం 10 గంటలకు ధీమవరం వెళ్లి మధ్యాహ్నం 3 గంటంకు పల్లా వెంకటరావు సన్మానసభలో పాల్గొంటారు. భీమవరంనుంచి కారులో రాత్రికి ఏలూరు చేరుతారు. 15 మధ్యాహ్నం బయలుదేరి 16 ఉదయం సికింద్రాబాద్ వస్తారు.

పాక్-చైనా సరిహద్దు

పెకింగ్, నవంబరు 11 : చైనా-పాకిస్తాన్ సంయుక్త సరిహద్దు విభజనవంఘ సమావేశం నేడు జరిగింది. సరిహద్దుపటాల వివరాలను పరిశీలించి, రెండుదేశాల సరిహద్దురేఖను నిర్ణయించడం ఈ సమావేశ లక్ష్యం.

కేరళకు ఆంధ్ర బియ్యం

రవాణా అయిన సరుకు వివరాలు

విజయవాడ, నవంబరు 12 : 1964 జనవరి నుండి నవంబరువరకు 8322 వ్యాగనుల బియ్యం కేరళకు రవాణా చేయడమైనదని, గత ఏడాది ఇదేకాలంలో 7251 వ్యాగనుల బియ్యంమాత్రమే రవాణా చేయడమైనదని, ఒక్కొక్క వ్యాగనులో 23 టన్నుల బియ్యం రవాణాచేయవచ్చునని, 1964 లో ఈ డివిజన్‌నుండి మొత్తం అన్నిచోట్లకు కలిసి 4,35000 టన్నుల బియ్యం రవాణాచేయడమైనదని రైల్వే ప్రతినిధి చెప్పారు.

10 వేలటన్నులబియ్యం పంపడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధపడిన అందుకు వ్యాగనులు కావలసి వున్నదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చేసిన ప్రకటనను రైల్వే ప్రతినిధి దృష్టికి తేగా, కేరళకు బియ్యం రవాణా చేసేందుకు కావలసినన్ని వ్యాగనులున్నాయని ఆయన అన్నారు.

'ఆంధ్రపత్రిక' ప్రతినిధి ఇలా వ్రాస్తున్నారు: "మూడు రోజుల్లో కేరళకు 5 ప్రత్యేక రైళ్లలో 5 వేల టన్నుల బియ్యం రవాణా చేయడమైనదని రైల్వేల ప్రతినిధి వేడిక్కడ చెప్పారు. ప్రధానంగా కృష్ణా, గోదావరి డెల్టాలనుండి బియ్యం రైళ్లద్వారా రవాణాచేయడం జరుగుతున్నది.

ఈ ఏడాది 6 లక్షల టన్నులదాకా బియ్యం యెగుమతి చేయడమవుతుందని అధికారులు విశ్వసిస్తున్నారు.

పైన చెప్పిన 5 ప్రత్యేక రైళ్ళలోను మూడు రైళ్లు మూడు వేల టన్నుల బియ్యంతో ఈవరకే కేరళకు వెళ్ళాయి. నేడు 2 వేల టన్నుల బియ్యంతో రెండు ప్రత్యేక రైళ్ళు వెళ్లుతున్నాయి.

కేంద్ర ఆహార రవాణా శాఖ డైరెక్టరు శ్రీ ఖన్నా నేడిక్కడికి వచ్చారు. విజయవాడ, కాకినాడ, తాడేపల్లిగూడెంలోని డిప్యూటీ రిలెక్టర్లు బియ్యాన్ని రైళ్ళకు యెక్కించి కవాణాచేసే కార్యక్రమాలను చూస్తున్నారు.

కేరళకు పాకిస్తాన్‌నుంచి బియ్యం

మూడునాలుగురోజులలో 5000 టన్నుల బియ్యంతో కరాచీనుంచి అల్లెప్పీకి ఒక ఓడ రానున్నట్లు తెలియజేశారు. కాలికట్‌లో ఒక ఓడనుంచి బియ్యం దింపుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌నుంచి, తంజావూరునుంచి బియ్యం, ధాన్యం వస్తున్నవి.

పరిస్థితి కొంతక్లిష్టంగా వున్నమాట విజమేకాని దొమ్మీలవల్ల అటకాయింపులవల్ల పరిస్థితి మారలేదనిమాత్రం గ్రహించదగునని శ్రీ ప్రసాద్ అన్నారు.

మద్రాస్ నూనె శుద్ధి కేంద్రం

1967 నుండి ఉత్పత్తి ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబరు 12: మద్రాస్ నూనె శుద్ధి కేంద్రంలో ఉత్పత్తి 1967 మధ్య నుండి ప్రారంభమౌతుంది. 1968 నాటికి ఉత్పత్తిపరిపూర్ణముగాసాగుతుంది. మద్రాసుకు ఉత్తరముగా మనాలిలో ఈ శుద్ధి కేంద్రమును ఏర్పాటు చేయాలని తాత్కాలికముగా నిర్ణయం జరిగింది.

ప్రణాళికా సంఘం పరిశీలన పరిధముగా మద్రాస్‌లో 2.5 మిలియన్. కలకత్తాలో 2 మిలియన్ శుద్ధికేంద్రము వుండవచ్చని అభిప్రాయ ఏర్పడింది. ఇండియన్ రిఫైనరీస్ లిమిటెడ్, పెట్రోలియంసంస్థలు 1963లో నూనె వాడకము లెఖలను తయారు చేశారు. ఇంతలో మద్రాస్, కలకత్తాలలో రిఫైనరీల పని ప్రారంభమైంది.

గ్రెనేడ్ ప్రేలి 40 మంది పిల్లలకు గాయాలు

పానమ్, నవంబరు 11 : పాఠశాల ఆటస్థలంలో ఒకబాలుగు ఆడుకుంటున్న సమయంలో అతని జేబులోని గ్రెనేడ్ ప్రేలి 40 మందిపిల్లలుగాయపడ్డారు16గురినిఆస్పత్రిలో చేర్చారు. మిగిలినవారిని ఔషధచికిత్సచేసి పంపారు.

బాలలకు ప్రయోజనకరమైన పద్ధతిలో నెహ్రూస్మారక కేంద్రం

మదరాసు పురజన సంఘం వినోద ప్రదర్శనలో శ్రీ భక్తవత్సలం సూచన

మదరాసు, నవంబరు 12 : స్వర్గీయ జవహర్‌లాల్‌నెహ్రూ కీర్తి ప్రతిష్ఠలకు అర్థవంతమైన పద్ధతిలో ఆయన అభిమాన పాత్రులైన బాల బాలికలకు ప్రయోజనకరంగా ఉండేటట్లు నెహ్రూ స్మారకకేంద్రం నెలకొనగలదనే ఆశిస్తున్నానని మదరాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం నెహ్రూ స్మారకనిధి సహాయార్థం మదరాసు పురజన సంఘం, రాత్రి మైలాపూర్ రసికరంజనీ సభవద్ద ఏర్పాటు చేసిన వినోద కార్యక్రమంలో ప్రసంగిస్తూ తెలియజేశారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న వివిధ కళాకారులను ముఖ్యంగా క్వీన్స్ మేరీ కళాశాల విద్యార్థినులను అయన శ్లాఘించారు. నెహ్రూ స్మారక నిధి సహాయార్థం ఎంతో ఆప్యాయకరమైన ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసిన మదరాసు పురజన సంఘాన్ని ప్రధానంగా సంఘ కార్యదర్శి శ్రీ జి. వరదప నుముఖ్యమంత్రి ప్రశంసించారు. కళాశాల విద్యార్థినులు, విద్యార్థులు వేషంలో ప్రదర్శించిన అభినయాన్ని కొనియాడారు.

మదరాసు పురజన సంఘం తరపున సంఘం కార్యదర్శి శ్రీ జి. వరదప నెహ్రూ స్మారక నిధికిగాను ముఖ్యమంత్రికి రు. 5 వేలకు చెక్కు సమర్పించారు.

మదరాసు హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ డబ్లియు. ఎస్. కృష్ణస్వామినాయుడు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

ఈ ఉత్సవం జయప్రదం కావాలని కోరుతూ, రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణ, కేంద్రమంత్రులు శ్రీ సంజీవయ్య, డా. కె.ఎల్. రావు, మాజీ మదరాసు గవర్నర్ శ్రీ చిమ్మనభాయి మేనా ప్రభృతులు పంపిన సందేశాలను సంఘం గౌరవ సభ్యుడు శ్రీ కత్తి వెంకటస్వామినాయుడు చదివారు. వేదికపైన ఆసీనులై నవారిలో ఫిలిమ్ జైనకర్ శ్రీ సి. ఎస్. రావు, ఫిలిమ్ కళాకారులు లేంగి, రాజసులోచన, గిరిజ, చంద్రకాంత, పద్మినీప్రియదర్శిని ఉన్నారు.

నెహ్రూ స్మారకనిధికి సావనీర్‌లో అడ్వర్టైజుమెంట్లు ద్వారా వెయ్యి రూపాయలు టిక్కెట్లు అమ్మకం ద్వారా రెండువేల రూపాయలు వసూలు చేసిన సంఘం సభ్యుడు శ్రీ డి. రంగనాయకులుకు ముఖ్యమంత్రి స్వర్ణ పతకాన్ని బహూకరించారు.

ఈ ప్రదర్శనకు చక్కని ఏర్పాట్లు చేసిన క్వీన్‌మేరీ కళాశాల నాటక సంఘం అధ్యక్షురాలు కుమారి శాంతి, కార్యదర్శిని చిత్రా ముత్తులకు గూడా శ్రీ భక్తవత్సలం పతకాలు బహూకరించారు.

'క్వీన్ మేరియన్స్' ఆర్కెస్ట్రాతో కార్యక్రమం ఆరంభమైంది. రాధిక, మల్లికల రాధాకృష్ణ నృత్యము, పుష్పలత, తమిళ ఏకాంక నాటిక, ఆండాల్ స్వప్నము, శ్రీ రాళ్లభండి కామేశ్వరరావు, శ్రీ సుందరం ప్రదర్శించిన షేక్‌స్పియర్ నాటకాలలోని కొన్ని సీనులు, ప్రేక్షకులను ఆహ్లాదపరచాయి.

వలువురు తెలుగు విద్యార్థినులున్న క్వీన్ మేరీస్ కళాశాలవారు ఒక తెలుగు ఏకాంకికను గూడా ప్రదర్శించిఉంటే బాగుండేది. అనేక మంది తెలుగుసభ్యులున్న మదరాసు పురజన సంఘమైనా ఈ లోటును భర్తీచేయవలసింది. ఇకమీదటనైనా యిలాంటి ప్రదర్శనలలో తెలుగు కార్యక్రమాలకు తగు ప్రోత్సాహం లభించగలదని ఆశించవచ్చు.

శ్రీ సి. ఎస్. రావు ప్రసంగించిన పిమ్మట కార్యదర్శి శ్రీ వరదప్ప ఈ కార్యక్రమంలో సహకరించిన వారందరికీ కృతజ్ఞత తెలుపుతూ వందన సమర్పణ చేశారు.

కుటుంబకార్డులపై బియ్యం సరఫరా

పౌరులకు సూచనలు

మద్రాస్, నవంబర్ 11 : మద్రాస్ నగరంలో (కార్పొరేషన్ అధీన ప్రాంతములో) కుటుంబకార్డులు ఆధారముగా బియ్యం సరఫరా నవంబర్ 16 నుంచి ప్రారంభమౌతుంది. కుటుంబముల వివరాలను సేకరించిన క్వీన్‌మేరీ కళాశాల నాటక సంఘం అధ్యక్షురాలు కుమారి శాంతి, కార్యదర్శిని చిత్రా ముత్తులకు గూడా శ్రీ భక్తవత్సలం పతకాలు బహూకరించారు.

'క్వీన్ మేరియన్స్' ఆర్కెస్ట్రాతో కార్యక్రమం ఆరంభమైంది. రాధిక, మల్లికల రాధాకృష్ణ నృత్యము, పుష్పలత, తమిళ ఏకాంక నాటిక, ఆండాల్ స్వప్నము, శ్రీ రాళ్లభండి కామేశ్వరరావు, శ్రీ సుందరం ప్రదర్శించిన షేక్‌స్పియర్ నాటకాలలోని కొన్ని సీనులు, ప్రేక్షకులను ఆహ్లాదపరచాయి.

వలువురు తెలుగు విద్యార్థినులున్న క్వీన్ మేరీస్ కళాశాలవారు ఒక తెలుగు ఏకాంకికను గూడా ప్రదర్శించిఉంటే బాగుండేది. అనేక మంది తెలుగుసభ్యులున్న మదరాసు పురజన సంఘమైనా ఈ లోటును భర్తీచేయవలసింది. ఇకమీదటనైనా యిలాంటి ప్రదర్శనలలో తెలుగు కార్యక్రమాలకు తగు ప్రోత్సాహం లభించగలదని ఆశించవచ్చు.

శ్రీ సి. ఎస్. రావు ప్రసంగించిన పిమ్మట కార్యదర్శి శ్రీ వరదప్ప ఈ కార్యక్రమంలో సహకరించిన వారందరికీ కృతజ్ఞత తెలుపుతూ వందన సమర్పణ చేశారు.

పత్రికలలో ప్రచురణ అయ్యే ఆరోపణలు

సంతానం కమిటీ సిఫార్సుకు ప్రభుత్వామోదం

న్యూఢిల్లీ, నవంబరు 11 : బాధ్యతగల పత్రికలలో ప్రచురితమయ్యే ఏర్పాటులను, ఆరోపణలను, నిరసించి తుణ్ణంగా దర్యాప్తు చేయించాలని సంతానంకమిటీ(అవినీతినిరోధం) చేసిన సిఫార్సును భారతప్రభుత్వం ఆమోదించింది.

ప్రభుత్వశాఖలు విధినిర్వహణ గావించడానికి వీలుగా తగిన సాంఘిక వాతావరణం సృష్టించడంలో పత్రికలు ప్రముఖంగా కృషిచేయగలవని కమిటీ తన నివేదికలో పేర్కొనివున్నది. ఉద్యోగుల విధినిర్వహణలో లోపాలను, అవినీతిని బహిరంగపరచి ఖండించడం స్వేచ్ఛాయుత వార్తాపత్రికల విధియని తెలిపింది. ప్రాసిక్యూషన్, లేదా డిపార్టుమెంటల్ విచారణ, వివరాలను పత్రికలకు తెలుపుతూవుండాలని సూచించివున్నది. సంపాదకులు, రిపోర్టర్లు, అక్రమ వర్తనలగురించి రహస్యంగా విజిలెన్స్ అధికారికి తెలిపేందుకు తగు ప్రోత్సాహం ఇవ్వబడాలని, వాటిని శ్రద్ధగా దర్యాప్తుచేయాలని కమిటీ సిఫార్సుచేసింది.

పండిత
వి. గోపాలాచార్యులవారి
ఓషామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు-17

అమ్మకము

తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ తాలూకా, సామర్లకోటలో ఈస్టరన్ ప్రేస్ అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషను అను పేరుతో నడుపబడుచున్న బోన్సు మిల్లు, పెంకులు మిల్లు, వర్కు షాపు వర్కింగు కండిషనులో వున్నవి.

వివరములకు : చలికి వీర్రాజు గారు
పెద్దాపురం తాలూకా, కాట్రావులపల్లి.

మైసూరు ఫారెస్టు డిపార్టుమెంటు,
సౌత్ కూర్గు డివిజన్, హున్సూరు.
తేది 28 అక్టోబరు 1964

నోటిఫికేషన్

ఇందువలన యావన్మందికి తెలియజేయునది యేమనగా, హున్సూరు ప్రభుత్వ కలప డిపోలో యీ క్రింద వివరించిన రకములు, పరిమాణముల కలపను, బహిరంగ వేలములో డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, సౌత్ కూర్గు డివిజన్, హున్సూరు, వారిచేగాని, లేక వారి అధికారముపొందిన యితర అధికారిచేగాని, విక్రయింపబడును.

డిపో వుండే స్థలము	అమ్మకము తేదీ మరియు కాలము	అమ్మకమునకు లభించగల పరిమాణము
[1] కూర్గ్ టింబర్ డిపో, హున్సూరు.	1964 నవంబరు 23, 24 తేదీలు సోమ, మంగళ వారములు	[1] బిటి Rd 15,000–0 ఘ. అ. లేక 425 cm
		[2] టేక్ Rd 40,000–0 ఘ. అ. లేక 1150 cm
		[3] టేకు దూలములు 2000 నెంబర్లు IV మరియు VII తరగతులు.
	1964 నవంబరు 25 వ తేది బుధవారము	[4] హోన్నె Rd 20,000–0 ఘ. అ. లేక 570 cm
		[5] పైజన్ 10,000–0 ఘ. అ. లేక 280 cm
		[6] జూడ్ 20,000–0 ఘ. అ. లేక 570 cm
		[7] నంది Rd 20,000–0 ఘ. అ. లేక 570 cm
		[8] మద్ది Rd 30,000–0 ఘ. అ. లేక 850 cm

అమ్మకము ప్రతిదినము 10 గంటలకు ప్రారంభమగును.

గమనిక: బిటి సిస్టెమెంటురకం 23 నవంబరు 1964న 10గంటలకు విక్రయింపబడును.

పై తెలిపిన తేదీలలో వేలము పూర్తికానియెడల తరువాతిగల తేదీలలో అదేకాలమునకు అమ్మకము తిరిగి జరుగును.

గమనిక: 1. పై పరిమాణములు యించుమించుగా వుండును.

2. అమ్మకము షరతులు, నిబంధనలు యథాప్రకారమే వుండును. పూర్తి వివరములు గల నోటిఫికేషన్ కాపీ కావలసినవారు డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, సౌత్ కూర్గు డివిజన్ హున్సూరువారికి దరఖాస్తుచేసి, ఆఫీసు దినములలో, ఆఫీసు వేళలలో పొందవచ్చును.

3. డిపార్టర్లు మరల వేలములో పాల్గొనుటకు అనుమతింపబడరు.

4. డిపార్టర్లును కలప మరల విక్రయింపబడును.

5. మొదటి డపా వేలములో పాల్గొనేవారు, తాము నివసిస్తున్న లేక తమకు ఆసక్తి గల ప్రాంతముపై అధికారములతపాశీల్‌దారు, గ్రామపంచాయితీ చర్మెన్, తాలూకా బోర్డు ప్రెసిడెంట్, మునిసిపల్ చర్మెన్‌ద్వారా పొందిన ఆయిడెంటిఫికేషన్ సర్టిఫికేట్‌ను వేలము జరుపు అధికారికి లేక వారి అనుమతి పొందిన అధికారిముందు దాఖలుపర్చి, వేలములో పాల్గొనవలెను.

6. వేలము అమ్మకము జరుపు ఆఫీసరుచేత వేలముపాటఆమోదింపబడగానే' పాట మొత్తములో [1/4] నాలుగవవంతును డిపాజిట్టుతో సహా చెల్లించవలెను. మిగిలిన [3/4] మూడుభాగముల వంతును, వేలము ముగింపన 4 క్యాలెండరు నెలలు లేక సామగ్రి తీసికొని పోవులోపల యేదిముందుగా వుంటే దానిలోపల మైసూరు అధికారప్రాంతములోగల ప్రభుత్వ ట్రజానాలోగాని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాలోగాని, స్టేట్‌బ్యాంకు ఆఫ్ మైసూరునందుగాని చెల్లించి పొందిన రసీదు చలానాను డివిజనల్‌ఫారెస్టు ఆఫీసరు, సౌత్ కూర్గు డివిజన్, హున్సూరు లేక అసిస్టెంట్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, సి.టి.డి హున్సూరు వారికి చేరునట్లు పంపవలెను.

7. ఇతరుల తరపున వేలములో పాల్గొను ఏజెంట్లు అమ్మక నిర్వహణాధికారి పర్మనెంట్ పవర్ ఆఫ్ అటర్నీని దాఖలు చేయవలయును.

8. కొనుగోలుదారుడు వెలను చెల్లించి సదరు రసీదును పంపిన తరువాత ఆ చలానాను ట్రెజరీషెడ్యూలుతో సరిచూచునంతవరకు టింబరు తీసుకొనుటకు అనుమతించబడును. బాంక్ డ్రాఫ్టులు డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసరు, సౌత్ కూర్గు డివిజన్, హున్సూరు లేక అసిస్టెంట్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, కూర్గు టింబర్ డిపో, హున్సూరువారికి చెందునట్లు తీసి పంపినచో కలప వెంటనే విడుదల చేయబడును.

(సం) డి. జి. చెన్నీ,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, సౌత్ కూర్గు డ

పశ్చిమ జర్మనీకి ఎగుమతులు

అభివృద్ధికి విజ్ఞప్తి

మద్రాసు, నవంబరు 12 : పశ్చిమ జర్మనీతో భారత్ వాణిజ్య విషయంలోగల ప్రతికూలవాణిజ్య శేషాన్ని సరిచేసుకునేందుకు కాఫీగింజలు తప్ప తక్కిన సరుకుల ఎగుమతులను ఎక్కువచేసే విషయాన్ని పరిశీలించవచ్చని పశ్చిమ జర్మనీ భారత రాయబారిగా నియమితులైన శ్రీ ఎన్. కె. బెనర్జీ చెప్పారు.

గత సాయంత్రం ఆంధ్ర వాణిజ్యమండలిని సందర్శించిన సందర్భంగా మాట్లాడుతూ, ఎగుమతికి అభ్యమయ్యే కాఫీగింజలు పరిమితంగా వుంటున్నందున పశ్చిమ జర్మనీకి కాఫీగింజల దిగుమతిని ఎక్కువచేయడం సహేతుకసాధ్యంకాదేమోనని, పరిశ్రమల స్థాపనవిషయంలో భారత, పశ్చిమ జర్మనీలమధ్య సహకారపు ఒప్పందాలకుగల అవకాశాలను అన్వేషిస్తానని, భారత్ తన ప్రాజెక్టులకు పశ్చిమ జర్మనీనుండి సహాయం పొందకలగవచ్చని శ్రీ బెనర్జీ అన్నారు.

అంతకుముందు వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ పి. బ్రహ్మయ్య శ్రీ బెనర్జీకి స్వాగతం చెబుతూ భారత్‌నుండి పశ్చిమజర్మనీకి ఎగుమతులను అభివృద్ధిపరచవలసిన అవశ్యకతను సహేతుకంగా నొక్కివక్కాణించారు. పశ్చిమ జర్మనీలో కిలో లేయాకు వెల రు10లు కాగా అందుపై రు 6 లు వినియోగపుపన్ను విధించబడుతున్నదంటూ యీ పన్ను తగ్గించవుకు కృషిచేయవలసిందిగాను మన జ్యూట్, స్టూలువస్త్రాల ఎగుమతికి పశ్చిమ జర్మనీ మార్కెట్ మనకు న్యాయమైన కోటా లభించేట్లు చూడవలసిందిగాను, ఆ దేశంలో జరిగే పరిణామాలు, ప్రదర్శనలలో పాల్గొనేవిషయంలో భారతప్రభుత్వానికి, ఎగుమతిదారులకు ఎప్పటికప్పుడు సలహా యివ్వవలసిందిగాను, సహకారపు టొప్పందాల తలూకు ప్రాజెక్టుల విషయంలో ఆలస్యం జరుగకుండా చూడవలసిందిగాను శ్రీ బ్రహ్మయ్య శ్రీ బెనర్జీకి విజ్ఞప్తిచేశారు.

శ్రీ ప్రసాద్ వందన సమర్పణ దేశారు.

తెనాలి హెడ్ పోస్టాఫీసు భవన ప్రారంభోత్సవం

తెనాలి, నవంబర్ 4 : ఇక్కడ రు 4 లక్షల ఖర్చుతో కట్టించిన హెడ్ పోస్టాఫీసు భవనానికి ఆంధ్రప్రదేశ్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ ఎం. బి. సారంగపాణి గత శుక్రవారం ప్రారంభోత్సవం జరిపారు.

ఉదయం జాబులువేస్తే అదేరోజు సాయంత్రం అని బట్వాడా అయ్యేందుకు వీలుగా గుంటూరు, తెనాలి, విజయవాడలమధ్య మోటార్ సర్వీసును ప్రవేశపెట్టటకు ప్రతిపాదించడం జరిగిందని, ఈ మూడు పట్టణాలమధ్య టెలిఫోను సౌకర్యం విషయంలో డైరెక్టు డయలింగ్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టదలచామని, 1967 మధ్యనుండి తెనాలిలో ఆటో టెలిఫోను ఎక్స్ఛేంజి పని చేయడం ప్రారంభమవుతుందని, శ్రీ సారంగపాణి చెప్పారు.



గుంటూరు పురవీధులలో ప్రధాని శ్రీ శాస్త్రి ఊరేగింపు దృశ్యం: ప్రక్కనవున్నవారు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్.

ఉస్మానియా విశ్వకళా పరిషత్తులో నెహ్రూఉత్సవాలు

విద్యార్థులకు మొరార్జీ దేశాయి సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్ నవంబరు 12

"నిర్భయము, ధైర్యము, త్యాగము పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జగత్ ప్రశక్తి పొందడానికి దారితీసిన మహత్తర గుణములు. జగత్ కళ్యాణము, లోకహితము అనే మహోన్నత శిఖరాలను అధిరోహించగలిగి లోకమహనీయుడనే పేరు పొందిన నెహ్రూ ఎట్టి మహత్తర ఆదర్శములు సాధించుటకు తమ జీవితాన్ని అర్పించారో మీరు గూడా అట్టి ఆదర్శాలను అలవర్చుకొన త్రికరణశుద్ధా యత్నించాలి. అప్పుడే నెహ్రూ వారోత్సవాలు చేస్తున్నందుకు సార్థకత కలుగుతుంది. అని శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న సాయంత్రం నిజాం కళాశాల ఆవరణలో ఉస్మానియా విశ్వకళాపరిషత్ విద్యార్థి సంఘం ఆధ్వర్యాన ఏర్పాటుచేయబడిన నెహ్రూ ఉత్సవాలకు ప్రారంభోత్సవము చేస్తూ చెప్పారు.

విద్యార్థిసంఘం అధ్యక్షులు శ్రీ జయపాల్ రెడ్డి సమావేశానికి అధ్యక్షత వహిస్తూ స్వాగత వచనాలు పలికారు. నిజాం కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ పారాణిక్, విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు శ్రీ దేశపాండే అనేకమంది విద్యార్థులు సభను అలంకరించారు.

శ్రీ మొరార్జీ ఇలా చెప్పారు: "నెహ్రూను ప్రపంచ మహాపురుషునిగా చేసిన గుణాలను మీరు మనసుచేయాలి. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత దేశపునర్నిర్మాణములో లీనమైవున్నాము. మనదేశము ఒకానొకప్పుడు సర్వదేశములకు తలమానికముగా వుండేది. అయితే కొన్ని తరాలుగా మనకు అన్ని రంగాలలోనూ దారిద్ర్యము పట్టుకున్నది. ఈ దారిద్ర్య విమోచనకు మహాత్మాగాంధీ మనకు దారిచూపారు. కాంగ్రెసు దానికి పట్టుగొమ్మ. ఏ మహత్కార్యము గాని ఒక్క వ్యక్తివల్ల గాజాలదు. ప్రజలకు ఆలంబనమై ఒకసంస్థ గావాలి. అదే కాంగ్రెసు. గాంధీజీ నెహ్రూ స్వాతంత్ర్య సముపార్జనకు పుద్యమాలను నిర్వహించారు. స్వరాజ్యాన్ని సాధించారు. స్వరాజ్యసాధన అనంతరం గాంధీ గతించారు.

దేశపునర్నిర్మాణ కార్యక్రమము నెహ్రూ పటేల్ ప్రభృతుల భుజస్కంధాలపై పడింది. అది జయప్రదమైనదంటే నెహ్రూ, సర్దారుల నిరంతర కృషే ప్రధాన కారణము. దేశము ఒక్క త్రాటిపై నిలబడగల్గిందంటే దానికి సర్దార్‌పటేల్ ప్రధాన కారణము. అందునా సర్దార్‌పటేల్ ప్రమేయం లేకపోతే అది ఏ విధముగా వుండేది హైదరాబాద్‌వారికి స్వానుభవైకవేద్యమే.

"దేశసౌభాగ్యాన్ని వృద్ధిచేయడానికి స్థబ్ధత లేక నిర్లిప్తత పనికిరాదు. ముందుచూపు వుండాలి. అభ్యుదయసోపానపరంపరకు నిరంతరకృషి అవసరము. అందుకు తగిన స్థిరమైన ప్రజాస్వామ్యమును మనము నెలకొల్పుకొనగలిగాము. మన పునాదులు సౌష్టవముగా పడినవంటే శ్రీ నెహ్రూ చాలావరకు అందుకు కారకులు. స్వరాజ్యము రాకపూర్వమే ప్రణాళికానుగత పురోభివృద్ధిని ఆయన చూడగలిగారు. ప్రణాళికలవల్ల తలసరి ఆదాయం రు250నుండి రు355కు పెరిగిందిఅదిలోఅభ్యుదయం కొంత మందగమనముతో వుండవచ్చు. పాట్టివాడిని అమాంతము పొడుగుచెయ్యాలనుకుంటే అది ప్రాణాంతకము కావచ్చు. అందువల్ల ప్రగతి క్రమానుగతముగా వుండాలి. ఆ సంగతి నెహ్రూ గ్రహించారు. అయితే నీలైనంత శీఘ్రమగతిన ఈ అభ్యున్నతి సాగాలి. ప్రజలు అప్రమత్తులై వుండాలని నెహ్రూ ఉపదేశించారు. ప్రపంచశాంతికి అహర్నిశలు కృషిచేశారు. అణుయుద్ధనివారణకు అహర్నిశలు కృషిచేశారు. అందుకు ఆయన ధీగత్వము కారణము. ధీరుడైనవాడు లక్ష్యమును చేరగలడు. రాజకీయరంగములో మనము నిర్భయత్వాన్ని సాధించముగాని ఆర్థిక సాంఘిక రంగాలలో సాధించలేదు. సామ్యవాద వ్యవస్థ మనలక్ష్యం. 'లోకాస్సమస్తా సుఖినోభవంతు' అన్నది మనధ్యేయం. అట్టి మహాదాదర్శమునకు సంస్కృతిశివనరం. పరిశ్రమ అవసరం. ఉన్నత విద్యాభ్యాసానికి ఉపకార వేతనాలు ఇవ్వాలి. ఉత్పత్తిని పెంచినప్పుడే నిర్భయత్వము వస్తుంది. విద్యవల్ల ధైర్యము వస్తుంది. ఆత్మ విశ్వాసము యుక్తాయుక్త వివక్షణ మనకుకావాలి. అలీన విధానమంటే ఎవరితో ఎప్పుడు కలసివుండమనిగాదు. మనకు అందరూ మిత్రులే. అయితే మనపై దండయాత్ర చేసేవారిని తరిమికొట్టేవరకు నిద్రపోరాదు. ఇతరులను బెదిరించేవానికన్న భీరువు మరొకడు వుండడు. తనకన్న మించిన ధీరుడు వస్తే వాని ధీరుత్వము వెల్లడికాగలదు. ధీరత్వము నకు సంస్కారము అవసరం. పరీక్ష వాయలేక ఉపాధ్యాయుడు పేపరు కష్టముగా ఇచ్చాడనడము సరిగాదు. ఈ వుత్సవాలు ఆత్మ పరిశీలనకు దోహదమైతే మంచిది."

విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ బి. కిషన్ అభివందనములు తెలిపారు.

భారత్‌కు ఆస్ట్రేలియా ఆహారపదార్థాలు

కాన్‌బెర్రా, నవం 12: భారత్‌లో ఆహారపదార్థాల కొరతను తగ్గించేందుకు బియ్యం గోధుమ వంటివి కొనే సూచనను పరిశీలించగలనని ప్రధాని సర్‌రాబర్ట్ మెంజీస్ నేడిక్కడ వాగ్దానం చేశారు.

ప్రతినిధులసభలో ప్రతిపక్షమైన లేబర్ పార్టీ నాయకుడు శ్రీ కాల్వెల్ చేసిన సూచనపై సర్ రాబర్ట్ పై జవాబిచ్చారు.

దిగుమతి లైసెన్సుల మంజూరులో జాప్యం తగ్గింది

తూర్పు జర్మనీ వాణిజ్య ప్రతినిధి వెల్లడి

మద్రాసు, నవంబరు 12 : తమ దేశంనుంచి కొన్ని ప్రత్యేకరకాల యంత్రాల దిగుమతికి, భారతప్రభుత్వం లైసెన్సులు ఇవ్వటంలో జాప్యం తగ్గిపోయిందనీ, ఈ విషయంలో పరిస్థితి గత సంవత్సరంకంటే ఈ ఏడు చాలా మేరుగుగా ఉన్నదనీ, మనదేశంలో తూర్పుజర్మనీ ప్రధాన వాణిజ్య ప్రతినిధి శ్రీ కె. బోట్‌గర్ నిన్న సాయంత్రం ఇక్కడి విలేఖరులగోష్ఠిలో తెలియజేశారు.

తూర్పు జర్మనీకి లభన ఎగుమతులను అభివృద్ధి పరచుకోగల అవకాశాలను భారతదేశం పరిశీలించదగునని, ఇందుకు భారతదేశం తూర్పు జర్మనీలో తన వాణిజ్య ప్రతినిధులను నియమించటం అవసరమనీకూడా ఆయన అన్నారు.

జి. డి. ఆర్. ప్రాంతీయ వాణిజ్య ప్రతినిధి డా॥ హెచ్. ఫౌల్‌వెట్టర్ శ్రీ బోట్‌గర్‌మ పరిచయంచేశారు.

భారతదేశం, ప్రత్యేకించి దక్షిణభారతదేశం పారిశ్రామికరంగంలో సాధించిన ప్రగతిని శ్రీ బోట్‌గర్ ప్రశంసించారు. లఘు పరిశ్రమల అభివృద్ధికి దక్షిణ భారతదేశంలో మంచి అవకాశాలు కలవనీ, ఈ పరిశ్రమలను నెలకొల్పటంలో సహకరించేందుకు తమదేశం ప్రయత్నించగలదనీ తెల్పారు.

భారతదేశంనుంచి ప్రస్తుతం తాము దిగుమతి చేసుకుంటున్న సరుకులను ప్రస్తావించి, ఉత్తరోత్తరా పారిశ్రామిక సరుకులను విరివిగా తెప్పించుకోవలసి ఉంటుందనీ, భారతీయ సరుకులధరలు ఎక్కువగా ఉండటం వాణిజ్యాభివృద్ధికి కొంతవరకూ అంతరాయం కలిగిస్తోందనీ ఆయన వివరించారు.



రాజాజీహాలు (మద్రాసు) లో జవహర్‌లాల్ నెహ్రూ దృక్పథము — మన లక్ష్యము" అన్న ప్రదర్శన ఏర్పాటుచేయబడినది. ఆ ప్రదర్శనను మాన్యేందుకు [illegible]

శిస్తుపైకందుర్వినియోగం చేసేవారిపై తీవ్ర చర్య

రెవెన్యూమంత్రి హెచ్చరిక : గ్రామాధికారులు తమ విధిబాధ్యతలను మరువరాదని ఉద్బోధ

(స్వకీయ విలేఖరి)

తెనాలి, నవంబరు 12 : గ్రామాధికారులు తమ హక్కులకోసం ఆందోళన చేస్తున్నప్పుడు, తమ విధులను, బాధ్యతలను మరువరాదని రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ఉద్బోధించారు.

ఆంధ్రరాష్ట్ర గ్రామాధికార్ల సంఘం వారి "గ్రామోద్యోగి" అనే తెలుగు మాస పత్రికకు మొన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా మాట్లాడుతూ, భూమిశిస్తు దుర్వినియోగం చేయబడితే అందుకు సంబంధించిన వారిపై తీవ్ర చర్య తీసుకోబడుతుందని మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి హెచ్చరించారు.

ఈ సందర్భంగా వీనస్ టాకీసు హాలులో జరిగిన సభకు శ్రీ ఎ. పాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ పులిపాక సూర్యప్రకాశరావు మంత్రికి స్వాగతం పలికారు. సంయుక్త కార్యదర్శి శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ మంత్రికి స్వాగత వినతిపత్రం సమర్పించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ బుద్ధవరపు వెంకటరత్నం సందేశాలను చదివారు. సంఘాధ్యక్షుడు శ్రీ కె. వీరభద్రరావు కూడా ప్రసంగించారు.

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు :

"గ్రామాధికారుల సమస్య చాలా ముఖ్యమైనది. ఈ సమస్య విషయమై ప్రభుత్వము ఆలోచిస్తూనే ఉన్నది. ప్రతిరంగంలోను మార్పులు వస్తూనే ఉంటాయి. అదేవిధంగా గ్రామాధికారుల వ్యవస్థలో పెద్ద మార్పు వచ్చింది. గ్రామాధికారుల వంశ పారంపర్యపు హక్కులు సుప్రీంకోర్టు తీర్పువల్ల తొలగించబడినవి. తరాలుగా ఉంటున్న గ్రామాధికార్ల వ్యవస్థను దెబ్బతీసే నిర్ణయాలు తొందరపాటుతో చేయబడరాదు. జాగ్రత్తగా పరిశీలించిన తరువాతే నిర్ణయాలు చేయాలి.

ఆంధ్ర ప్రాంతంలో శిస్తు వసూలు అంత సంతృప్తికరంగాలేదు. ఒక్క గుంటూరు జిల్లాలోనే సుమారు రు. 60 లక్షలు బకాయి పడింది. మొత్తం రాష్ట్రమంతటా కలిసి రు. 1 కోటి బకాయి పడింది. బకాయిలను పూర్తిగా వసూలు చేయకుంటే ప్రభుత్వం సక్రమంగా పని చేయడము ఏ ప్రభుత్వానికైనా కష్టంగా ఉంటుంది.

తెలంగాణా ప్రజలు భూమిశిస్తు అరితా చెల్లించారు. అక్కడ బకాయిలు లేవు. ప్రతి సంవత్సరము క్రమంగా భూమి శిస్తును వసూలు చేయడం గ్రామాధికార్లకే గాకుండా రైతులకు కూడా సహాయకారిగా ఉంటుంది. ఎందుకంటే పైకమంతా ఒకేసారి చెల్లించడము రైతులకు కష్టనష్టముంటుంది. బకాయి మొత్తాన్నంతా వసూలు చేయడం గ్రామాధికార్లకు కష్టమవుతుంది.

"గ్రామోద్యోగి" పత్రిక గ్రామాధికారుల ఇబ్బందులను, సమస్యలను, కోర్కెలను ప్రభుత్వ దృష్టికితెచ్చి వారికి తోడ్పడుతుంది."

శ్రీ నోగేనేని నాగేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

జపాన్ రేవులో అమెరికా జలాంతర్గామి

నిరసన ప్రదర్శనలు

టోకియో, నవం 12: అణుశక్తితో పని చేసే "సీడ్రగన్" అనే అమెరికన్ జలాంతర్గామి నిన్నవచ్చిన క్యూషూలోని ససెబో రేవుకు నిరసన ప్రదర్శనలమధ్య చేరింది. సీసెబోలోని అమెరికా నౌకాస్థావరంలోకి ముందు దాదాపు 1300 మంది జైటాయింపుచేసి నిరసన ప్రదర్శనలు గావించారు. సోషలిస్టు కమ్యూనిస్టుపార్టీల పిలుపుపై ఎటువంటి దుర్ఘటన లేకుండా ప్రదర్శనలు జరిగినవి. అయితే ద్వారంవద్ద చిన్నచిన్న ఘర్షణలు జరిగినవి. జపాన్‌రేవుకు ఇటువంటి జలాంతర్గామి రావడం ఇదే మొదటిసారి.

రోజంతా ఉత్సాహముగా ఉండుటకు

సాతె డ్రింకింగ్ చాకొలెట్‌ను త్రాగండి

సాతె బిస్కట్ అండ్ చాకొలేట్ కంపెనీ లి., పూనా-2

SBC-2027EL

మీకు కావలసిన బెల్టులను క్రాంప్టన్స్ వారి వద్దనే కొనండి. వారికి బెల్టులను గురించి బాగుగా తెలియును.



మీయొక్క బెల్టులకు సంబంధించిన సమస్యలను మాతో సంప్రదించండి. మా ప్రతినిధుల అనుభవమును మీరు వినియోగించుకొనండి.

దక్షిణ భారత ఏజెంట్లు :

పెన్నార్

పారిశ్రామిక 'వి' బెల్టులకు ఫ్యాన్ బెల్టులకు, పుల్లీలకు

ది క్రాంప్టన్ ఇంజినీరింగ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్,

హెడ్ఆఫీసు : సెకండు లైను బీచ్, మద్రాసు-1

బ్రాంచీలు : కోయంబత్తూరు, మధుర, బెంగళూరు, పీతింద్రాబాదు, విజయవాడ.

NT/CE/F/1900.

కుటుంబము అంతటికి ఫోస్‌ఫోమిన్‌వల్ల ఆరోగ్యము కలుగును

ఫోస్‌ఫోమిన్‌లో విటమిన్ బి కాంప్లెక్స్ మరియు అనేక గ్లయిసరో ఫాస్ఫేటులు గలవు...అవి మీ కుటుంబమును దారుఢ్యముగా, నరదాగా, ఆరోగ్యముగా నుంచును. ఇంట్లో ఫోస్‌ఫోమిన్‌తో, ఆలసట, అయాసము ఇంక ఎంతమాత్రమూ వుండవు. ఫోస్‌ఫోమిన్ శక్తి నిచ్చును, ఆకలిని అధికము చేయును. సహనశక్తిని పెంపొందించును. మరియు శరీరముయొక్క విరోధక శక్తిని ఎక్కువ చేయును. కుటుంబములో అంతా ఫోస్‌ఫోమిన్‌తో ఆరోగ్యమును పొందుదురు — అది ఆకువచ్చ వంటు రుచిగల విటమిన్ టానిక్.

SQUIBB A century of experience builds faith · SARABHAI CHEMICALS

Shilpi SC 43A Tel

చిన్నరకంఅణ్వస్త్రాలను ఉత్పత్తి చేసుకోనివ్వాలి

వాటికన్‌కు అమెరికా బ్రిటిష్ బిషప్‌ల విజ్ఞప్తి

వాటికన్‌సిటీ, నవంబరు 11: అణ్వస్త్రాలన్నిటినీ ప్రపంచ రాజ్యాలన్నీ ఖండించాలని వాటికన్ కౌన్సిల్ విజ్ఞప్తిని జారీచేయరాదని అమెరికన్, ఇంగ్లీషు బిషప్‌లు నిన్న సూచించారు.

ఇప్పటి కౌన్సిల్ ముందున్న ముసాయిదా పాఠ్యం అణ్వస్త్రాలను ఖండిస్తున్నదని, కాని గట్టి ఫలితాలనిచ్చే చిన్నరకం అణ్వస్త్రాల సంగతిని విస్మరించటం జరిగిందని బిషప్ ఫిలిప్ హన్నా (వాషింగ్టన్) అన్నారు. ప్రపంచ శాంతిని పెంపొందించటం, ఆధునిక ప్రపంచంలో క్రైస్తవ దేవాలయం స్థానానికి సంబంధించిన యావత్తు పాఠాన్ని సవరించాలని ఆయన కోరారు.

ఆత్మరక్షణకు న్యాయసమ్మతమైన యుద్ధాలు జరిపేవారు అణ్యస్త్రబలం విషయంలో సహేతుకమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవచ్చునని ఆర్చిబిషప్ జార్జి అండ్రూ బెక్ (లివర్‌పూల్) సూచించారు.

చిత్తూరులో సహకార వారోత్సవాలు

చిత్తూరు, నవంబరు 12: చిత్తూరు పట్టణంలో యీనెల 7 వ తేదీనుండి అఖిలభారత సహకార వారోత్సవములు జరుగుతున్నవి. గత శనివారం స్థానికజిల్లాకేంద్ర సహకారబ్యాంకు నూతనభవనంపై సదరుబ్యాంకు అధ్యక్షుడు శ్రీ పి' వెంకటకృష్ణమనాయుడు సహకార పతాకమును ఎగురవేశారు. శ్రీ సి. వేంకటరమణయ్యర్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో జిల్లాకలెక్టరు శ్రీ టి. లక్ష్మారెడ్డి సహకారవారోత్సవములకు ప్రారంభోత్సవం జరిపారు. చిత్తూరు టవున్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ పి. ఎస్. రామచంద్రన్ ప్రసంగించారు. 8 వ తేదీన జిల్లా మార్కెటింగ్ సొసైటీ భవనాలో శ్రీ ఎస్. పి. చంగల్వరాయనాయుడు అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ సి. డి. నాయుడు, డా. సి. వి.ఎల్. నారాయణ తదితరులు సహకారోద్యమ ప్రయోజనాలను గూర్చి మాట్లాడారు.

ఈ సహకారోత్సవములు రేపటితో సమాప్తమవుతవి. (స్వ. వి.)

ఆమలాపురంలో

అమలాపురం, నవం 12: స్థానిక కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్వర్యాన గత శనివారం ఇక్కడ 42 వ వార్షిక సహకార వారోత్సవాలు ప్రారంభమైనవి. "సుబ్బరాజు భవనం" పై 7 రంగుల పతాకమును శ్రీకూచిమంచి వెంకటరత్నం ఎగురవేశారు. ఎస్. కె. సి. సి. బ్యాంకు ఆవరణలో జరిగిన బహిరంగ సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ, సహకారసంస్థలు విజయవంతంగా పనిచేయడానికి వ్యక్తులలో నైతికగుణము పెంపొందాలని శ్రీ కూచిమంచి వెంకటరత్నం ఉద్బోధించారు. శ్రీ కె. వెంకటేశ్వర్లు అఖిలభారత సహకార సమాజాన్ని చదివారు. శ్రీ కె. సత్యనారాయణకూడా ప్రసంగించారు. శ్రీ కె. [illegible]

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 687, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambha Prasad. Phone: Madras: 29766, 29767 & 21747; Hyderabad: 42203.